రిపోర్టర్లు కావలెను
అధునాతన సాంకేతికతతో..
ఎప్పటి వార్తలు అప్పుడు అందించేందేందుకు
మీ ముందుకు వచ్చిన
ప్రజా టెలివిజన్
యూట్యూబ్ చానల్‌లో పని చేయుటకు
రిపోర్టర్లు కావలెను. ఎలాంటి టార్గెట్లు ఉండవు.
నిత్యనూతనంగా వార్తలు, లైవ్‌లు అందించడమే మీ పని..
సంప్రదించండి: 8309979541, 9494659622
ప్రజా TV PRAJA TELEVISION The People's Favour
మా యూట్యూబ్ చానల్‌ను సపోర్ట్ చేయండి 8309979541
ప్రజా టెలివిజన్ తాజా వార్తలు, అప్‌డేట్, లైవ్ ప్రోగ్రామ్‌ల కోసం లైక్, షేర్, సబ్‌స్క్రైబ్

Bhavani Publication Trust
APTEL/2001/5268
https://prajatheerpudaily.com

# ప్రజాతీర్పు

**The people's Verdict**

**తెలుగు జాతీయ దినపత్రిక**

సంపుటి : 25 | సంచిక : 16 | హైదరాబాద్ | మంగళవారం 7 జనవరి 2025 | పేజీలు : 8 | వెల : రూ. 1/-
Cerculated From : KARIMNGAR, HYDERABAD, WARAGAL, RANGAREDDY, MAHABOOBNAGAR, THIRUPATI, GUNTUR, KURNOOL, ANATAPUR, VISAKAPATNAM, CHENNAI, BANGALOOOR



## రైతు నేతలతో భేటీకి రాష్ట్రపతి నిరాకరణ

3

## భారత్‌లో హెచ్‌ఎంపీవీ కలకలం

దేశంలో ఆరు పాజిటివ్ కేసులు నమోదు



3



8 మంది జవాన్లు మృతి..

## ఛత్తీస్‌గఢ్‌లో నక్సల్స్ దారుణం



## ఏసీబీ కార్యాలయం వద్ద హైడ్రామా

- లాయర్లతో రావొద్దన్న ఏసీబీ..లేఖ ఇచ్చి వెనుదిరిగిన కేటీఆర్
- 9న హాజరు కావాలంటూ ఏసీబీ మరో నోటీస్

హైదరాబాద్: రాష్ట్రంలో సంచలనం రేపిన ఫార్ములా–ఈ కార్ రేసింగ్ కేసు విచారణకు సంబంధించి సోమవారం బంజారాహిల్స్‌లోని ఏసీబీ కార్యాలయం వద్ద స్వల్ప ఉద్రిక్తతతో కూడిన హైడ్రామా చోటు చేసుకున్నది. విచారణకు వచ్చిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ తనవెంట లీగల్ టీమ్‌ను తీసుకురావటం పట్ల ఏసీబీ అధికారులు అభ్యంతరం తెలిపారు. దాంతో వారితో వాదించిన కేటీఆర్.. చివరికి ఒక లేఖను ఏసీబీ దర్యాప్తు అధికారికి అందజేసి అక్కడి నుంచి

- మిగతా 2వ పేజీలో




## భారతీయ రైల్వేలకు బెంచ్ మార్క్

# నాలుగు విభాగాలుగా అభివృద్ధి

- హైస్పీడ్ రైళ్లకు పెరుగుతున్న డిమాండ్
- దేశంలో కనెక్టివిటీకి కొత్త పుంతలు
- ఎయిర్‌పోర్టును తలపించేలా చర్లపల్లి రైల్వే స్టేషన్
- చర్లపల్లి రైల్వే టెర్మినల్ ప్రారంభోత్సవంలో ప్రధాని మోడీ

భారత రైల్వేలకు బెంచ్ మార్క్ క్రియేట్ చేస్తున్నామని, కోట్లాది మందిని వందే భారత్ రైళ్లు గమ్యం చేరుస్తున్నాయని ప్రధాని మోడీ అన్నారు. ఎయిర్‌పోర్టును తలపించేలా చర్లపల్లి రైల్వే స్టేషన్ నిర్మాణం జరిగిందని, రూ.413 కోట్లతో చర్లపల్లి రైల్వే టెర్మినల్ పనులు చేపట్టినట్టు తెలిపారు. సర్వ హంగులతో స్టేట్ ఆఫ్ ఆర్ట్ టెక్నాలజీతో అధునాతనంగా నిర్మించిన చర్లపల్లి రైల్వే టెర్మినల్‌ను సోమవారం మధ్యాహ్నం ప్రధాని వర్చువల్‌గా ప్రారంభించి మాట్లాడారు. ఈ రైల్వే స్టేషన్ ఓఆర్ఆర్‌కు అత్యంత సమీపంలో ఉందని, తెలంగాణ ప్రగతిలో ఇది అత్యంత కీలకంగా మారబోతుందని అన్నారు.

హైదరాబాద్: భారత రైల్వేలకు బెంచ్ మార్క్ క్రియేట్ చేస్తున్నామని, కోట్లాది మందిని వందే భారత్ రైళ్లు గమ్యం చేరుస్తున్నాయని ప్రధాని మోడీ అన్నారు. ఎయిర్‌పోర్టును తలపించేలా చర్లపల్లి రైల్వే స్టేషన్ నిర్మాణం జరిగిందని, రూ.413 కోట్లతో చర్లపల్లి రైల్వే టెర్మినల్ పనులు చేపట్టినట్టు తెలిపారు. సర్వ హంగులతో స్టేట్ ఆఫ్ ఆర్ట్ టెక్నాలజీతో అధునాతనంగా నిర్మించిన చర్లపల్లి రైల్వే టెర్మినల్‌ను సోమవారం మధ్యాహ్నం ప్రధాని వర్చువల్‌గా ప్రారంభించి మాట్లాడారు. ఈ రైల్వే స్టేషన్ ఓఆర్ఆర్‌కు అత్యంత సమీపంలో ఉందని, తెలంగాణ

- మిగతా 2వ పేజీలో



ఓల్డ్ సిటీ కాదు..

## ఒరిజినల్ సిటీ

- అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉంది.. ఉస్మానియా ఆస్పత్రికి త్వరలో శంకుస్థాపన
- ఎంఐఎంతో కలిసి ముందుకు సాగుతాం : ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి
- ఆరాంఘర్ చౌరస్తా ఫ్లై ఓవర్ ప్రారంభం.. డాక్టర్ మన్మోహన్ సింగ్ ఫ్లైఓవర్ బ్రిడ్జిగా పేరు
- అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉంది : సీఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్: పాతబస్తీ ఓల్డ్ సిటీ కాదు.. ఒరిజినల్ సిటీ అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత

- మిగతా 2వ పేజీలో



## పుష్పకేమో నీతులు చెప్తారా?

- గేమ్‌ఛేంజర్‌కి పాటించరా.. పవన్
- కల్యాణ్‌పై అంబటి రాంబాబు సెటైర్లు

ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌పై మాజీ మంత్రి అంబటి రాంబాబు మరోసారి విమర్శలు గుప్పించారు. గేమ్‌ఛేంజర్ ప్రీ రిలీజ్ ఈవెంట్‌కు వెళ్లొస్తూ ఇద్దరు అభిమానులు మరణించిన ఘటనపై పవన్ కల్యాణ్ వ్యవహరించిన తీరుపై మండిపడ్డారు. పుష్పకేమో నీతులు చెప్తారా? గేమ్‌ఛేంజర్‌కి పాటించరా అంటూ ట్విట్టర్ (ఎక్స్) వేదికగా ప్రశ్నించారు. అంతకుముందు గేమ్‌ఛేంజర్ ఈవెంట్ సమయంలో పవన్ కల్యాణ్ చేసిన వ్యాఖ్యలపైనా అంబటి రాంబాబు విమర్శలు చేశారు. హీరోలు వచ్చి మాకు నమస్కారం పెట్టాలనే మనస్తత్వం మాది కాదంటూ గేమ్‌ఛేంజర్ ఈవెంట్‌లో పవన్ కల్యాణ్ వ్యాఖ్యానించారు. ‘ సినిమా టికెట్ల ధరలు పెంచేందుకు హీరోలతో పనేంటి?

- మిగతా 2వ పేజీలో



నాలుగేండ్లలో

## 80 లక్షల ఇండ్ల నిర్మాణం

- జనవరి 31లోపు పంపిణీ
- 1.5 లక్షల మొండిగోడల ఇండ్లను పూర్తి చేస్తాం
- 26 నుంచి కొత్త రేషన్‌కార్డులు : హన్మకొండ జిల్లా పర్యటనలో మంత్రి పొంగులేటిశ్రీనివాస్‌రెడ్డి

వరంగల్: నాలుగేండ్లలో రాష్ట్రంలో 80 లక్షల ఇందిరమ్మ ఇండ్లను నిర్మించి పేదలకు పంపిణీ చేస్తామని గృహ నిర్మాణ, రెవెన్యూ, ప్రజా సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. సోమవారం హన్మకొండ జిల్లా కేంద్రంలో ఎలక్ట్రిక్ బస్సులను ఆయన ప్రారంభించారు. అనంతరం కలెక్టరేట్‌లో గృహ నిర్మాణ శాఖపై నిర్వహించిన

- మిగతా 2వ పేజీలో



## నెలకు 4 వేల కోట్లు లోటు

- ఆర్థిక ఇబ్బందుల్లో రాష్ట్రం
- అధిగమించేందుకు ప్రయత్నాలు
- దేశానికే రతన్ టాటా ఒక బ్రాండ్: లోకేశ్

భీమవరం : ‘రాష్ట్రం ఆర్థిక ఇబ్బందుల్లో ఉంది. ప్రతి నెలా రూ.4,000 కోట్లు లోటు బడ్జెట్‌తో ప్రభుత్వం నడుస్తోంది. అయినా అభివృద్ధి వైపు అడుగులు వేస్తున్నాం. లోటును తగ్గించే ప్రయత్నాలు చేస్తున్నాం’ అంటూ రాష్ట్ర మంత్రి నారా లోకేశ్ పేర్కొన్నారు. పశ్చిమ గోదావరి జిల్లా ఉండి, భీమవరం నియోజకవర్గాల్లో సోమవారం ఆయన పర్యటించారు. దాతల సహకారంతో డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు ఉండిలో పునరుద్ధరించిన జిల్లా పరిషత్ ప్రభుత్వం పాఠశాలను లోకేశ్ ప్రారంభించారు. పెద అమిరంలో పద్మవిభూషణ్ రతన్‌టాటా కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ‘భారతదేశ చరిత్రలో విలువలతో కూడిన వ్యాపారాన్ని నిర్వహించిన పారిశ్రామికవేత్త రతన్‌టాటా. ఆయన ఒక బ్రాండ్. నష్టాల్లో వున్న కంపెనీలను తీసుకుని లాభాలబాట పట్టించారు. భారత్ దేశం బ్రాండ్ తగ్గిపోతుందని తాజ్ హోటళ్లను ఇతర దేశాలకు

- మిగతా 2వ పేజీలో

# భారతీయ రైల్వేలకు బెంచ్ మార్క్ నాలుగు విభాగాలుగా అభివృద్ధి

(మొదటి పేజీ తరువాయి)

ప్రగతిలో ఇది అత్యంత కీలకంగా మారబోతుందని అన్నారు. సోలార్ స్టేషన్‌గా చర్లపల్లి రైల్వే స్టేషన్‌ను తీర్చిదిద్దారని అన్నారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో భాగంగా చర్లపల్లి లాంటి స్టేషన్లు ఎంతో అవసరమని, 2014లో కేవలం 5 నగరాల్లోనే మెట్రో ఉందని, పదేండ్లలో 21 నగరాలకు మెట్రో విస్తరించిందని చెప్పారు. వందేభారత్, అమృత్ భారత్, నమో భారత్ రైళ్లు తెచ్చామనీ, హైస్పీడ్ రైళ్ల కోసం డిమాండ్ పెరుగుతోందనీ అన్నారు. 180 కిలో మీటర్ల వేగంతో వందేభారత్ స్లీపర్ కోచ్ రైలు ట్రయల్ రన్ పూర్తైందన్నారు. త్వరలోనే బుల్లెట్ రైలు సాకారం అవుతుందని చెప్పారు. పదేండ్లలో 30 వేల కిలో మీటర్ల రైల్వే లైన్లు నిర్మించామని తెలిపారు. నాలుగు విభాగాలుగా రైల్వేలను అభివృద్ధి చేస్తున్నామన్నారు. మౌలిక వసతులు, ప్రయాణికుల సదుపాయాలు, మారుమూల ప్రాంతాలకు కనెక్టివిటీ, ఉపాధి కల్పనే తమ లక్ష్యమని తెలిపారు. జమ్మూకశ్మీర్, ఒడిషా, తెలంగాణలో కొత్త కనెక్టివిటీకి ఏర్పాట్లు జరిగాయని, రైల్వే ఆధునికీకరణకు ప్రాధాన్యం ఇస్తున్నామని చెప్పారు. చర్లపల్లి టెర్మినల్ ఏర్పాటుతో సికింద్రాబాద్, కాచిగూడ రేల్వే స్టేషన్లపై ఒత్తిడి తగ్గుతుందని తెలిపారు. సికింద్రాబాద్, నాంపల్లి, కాచిగూడలో రద్దీ తగ్గుతుందన్నారు. అంతేకాకుండా వస్తు రవాణా, వాణిజ్య వ్యాపారానికి ఉపయోగపడటమే కాకుండా ఎంతో మందికి జీవనోపాధి, ఉద్యోగ వసతుల కల్పన జరుగుతుందన్నారు.



### కేంద్రం సహకరించాలి : సీఎం రేవంత్‌రెడ్డి

కేంద్రం సహకరిస్తే తెలంగాణ ట్రిలియన్ (లక్ష కోట్లు) ఎకానమీ సాధిస్తుందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. మెట్రో రైలు విస్తరణకు కేంద్రం సహకరిం చాలని ప్రధాని మోడీని కోరారు. చర్లపల్లి రైల్వే టెర్మినల్ ప్రారంభోత్సవంలో సీఎం వర్చువల్‌గా హాజరై మాట్లాడారు. తెలంగాణకు డ్రైపోర్టు ఇవ్వాలని, ఆర్‌ఆర్ ఆర్ నిర్మాణానికి సహకరించాలని కోరారు. ప్రజా రవాణా వ్యవస్థ మెరుగుదలకు కేంద్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని కేంద్ర సహాయ మంత్రి బండి సంజరు అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయం, సహకారంతో వివిధ ప్రాజెక్టుల అమలుకు పరస్పర సహకారం అందించుకోవాలని సూచించారు. ఇప్పటిదాకా రూ.32వేల కోట్లను కేంద్ర ప్రభుత్వం వివిధ ప్రాజెక్టుల కోసం అందించిందని తెలిపారు.

### కేంద్రం ప్రత్యేక నిధులు కేటాయించాలి : మంత్రి శ్రీధర్‌బాబు

చర్లపల్లి రైల్వే టెర్మినల్ నుంచి రవాణా సదుపాయాల మెరుగుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అన్నారు. కేంద్ర ప్రభుత్వం కూడా ఇందుకోసం ప్రత్యేక నిధులను మంజూరు చేయాలని కోరారు.

### ఇది ఆదర్శ టెర్మినల్ : రైల్వే సహాయ మంత్రి వి. సోమన్న

చర్లపల్లి టెర్మినల్ దేశంలోనే అద్భుత ఆదర్శ టెర్మినల్ అని కేంద్ర రైల్వే సహాయ మంత్రి వి.సోమన్న అన్నారు. రాష్ట్రంలో రూ.2వేల కోట్లతో ఆర్‌ఓబీ, ఆర్‌యూలను నిర్మించడానికి నిధులు విడుదల చేసిందని, ఇది ప్రధానమంత్రి రాష్ట్రానికి ఇచ్చిన బహుమానం అని తెలిపారు. ఈ టెర్మినల్ నుంచి వివిధ ప్రాంతాలకు అప్రోచ్ రోడ్ల నిర్మాణం కోసం రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకోవాలని సూచించారు.

### అభివృద్ధికి కట్టుబడిన కేంద్రం : కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

తెలంగాణ, హైదరాబాద్ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి అన్నారు. తెలంగాణ గేమ్ చేంజర్‌గా ట్రిపుల్ ఆర్ ఉండబోతుందని చెప్పారు.

### గొప్ప విజన్‌తో చర్లపల్లి టెర్మినల్ నిర్మాణం : ఎంపీ ఈటల రాజేందర్

హైదరాబాద్ నగరాన్ని సంపూర్ణంగా అభివృద్ధి చేయాలనే సంకల్పంతో చర్లపల్లి టెర్నినల్ నిర్మాణం చేసి తెలంగాణ ప్రజలకు అంకితం చేస్తున్నామని ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. ప్రపంచ దేశాలతో పోటీపడే విధంగా దేశ వ్యాప్తంగా మోడ్రన్ రైల్వే స్టేషన్లు నిర్మాణం జరుగుతున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో గవర్నర్ విష్ణుదేవ్‌వర్మ, కేంద్ర రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్, కేంద్ర మంత్రులు రవనీత్ సింగ్, నగర మేయర్ గద్వాల విజయలక్ష్మి, ఉప్పల్ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతమ్, కీసర ఆర్డీఓ సైదులు తదితరులు పాల్గొన్నారు.

# పుష్పకేమో నీతులు చెప్తారా?

(మొదటి పేజీ తరువాయి)

హీరోలు ఎందుకు రావాలి? అలా హీరోలని రప్పించుకోవడం మాకు ఇష్టం లేదు. నిర్మాతలు, ట్రేడ్ బాడీ యూనియన్ వచ్చినా టిక్కెట్ల ధరలు పెంపు ఇస్తాం. గత ప్రభుత్వంలో మాదిరి హీరోలు వచ్చి మాకు నమస్కారాలు పెట్టాలని ఆలోచించే లో లెవల్ వ్యక్తులం కాదు. మేము స్వర్గీయ ఎన్టీఆర్ నుంచి చాలా నేర్చుకున్నాం. ఆయన్ని ఎంతమంది విమర్శించినా కలసి నటించేప్పుడు బాగున్నారా అని గుండె నిండుగా పలుకరించేవారు. ఎన్టీఆర్ ప్రభుత్వంలో కృష్ణ లాంటి వారు కాంగ్రెస్ పార్టీలో ఉన్నా ఎప్పుడూ ఇతర హీరోల మీద వివక్ష చూపలేదు. చిత్ర పరిశ్రమ తాలూకు ఔన్నత్యం అది. దాన్ని మేము కొనసాగిస్తాం. చంద్రబాబు నాయుడు గారు చిత్ర పరిశ్రమను ఎప్పుడూ ఇబ్బంది పెట్టలేదు. గత ప్రభుత్వంలో మాదిరి మీరంతా అభిమానించే మెగాస్టార్ చిరంజీవి లాంటి వారిని గాని, బాహుబలి ప్రభాస్ లాంటి వారిని గాని, ప్రిన్స్ మహేశ్ బాబు లాంటి వారినిగానీ మేము పిలవం. మాకు చిత్ర పరిశ్రమ మీద గౌరవం ఉంది. ' అంటూ పవన్ కల్యాణ్ చెప్పుకొచ్చారు. అయితే పవన్ కల్యాణ్ చేసిన ఈ వ్యాఖ్యలపై అంబటి రాంబాబు ట్విట్టర్ వేదికగా సెటైర్లు వేశారు.

# ఓల్డ్ సిటీ కాదు.. ఒరిజినల్ సిటీ

(మొదటి పేజీ తరువాయి)

హైదరాబాద్ అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతూ అనతి కాలంలోనే ఫ్లైఓవర్‌ను పూర్తి చేసిందన్నారు. జూపార్క్ నుంచి ఆరాంఘర్ వరకు ఆరు వరుసల్లో నిర్మించిన ఫ్లై ఓవర్ బ్రిడ్జిని సోమవారం ముఖ్యమంత్రి ప్రారంభించారు. సుమారు 800 కోట్లతో 4 కిలోమీటర్ల మేర నిర్మించిన ఈ ఫ్లైఓవర్ పీవీ ఎక్స్‌ప్రెస్ ఫ్లైఓవర్ తర్వాత రాష్ట్రంలోనే రెండో అతిపెద్దదిగా నిలిచింది. దీనికి మాజీ ప్రధాని, మన్మోహన్ సింగ్ పేరు పెట్టాలని నిర్ణయించినట్టు సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ.. పాత నగరమే అసలైన హైదరాబాద్ నగరం అని, నిజాం కాలంలోనే హైదరాబాద్ పేరు ప్రతిష్టలు పొందిందని అన్నారు. కాంగ్రెస్ హయాంలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్.రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో పీవీ నరసింహారావు ఫ్లైఓవర్ ఎక్స్‌ప్రెస్ హైవే బ్రిడ్జి నిర్మించారని, ఆ తర్వాత అతిపెద్ద ఫ్లైఓవర్ జూపార్క్ నుంచి ఆరాంఘర్‌దేనని చెప్పారు. ఉస్మానియా ఆస్పత్రిని త్వరలోనే గోషామహల్‌లో నిర్మించేందుకు శంకుస్థాపన చేస్తామన్నారు. అభివృద్ధి, రోడ్ల విస్తీర్ణం, మూసీ నదిలోకి గోదావరి జలాలను తీసుకురావడం, మెట్రో రైలు, నిరుద్యోగులకు ఉద్యోగ కల్పనతో ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు. జూపార్క్ నుంచి మీరాలం ఫిల్టర్ వరకు కేబుల్ బ్రిడ్జిని నిర్మించి అత్యంత ఆకర్షణీయమైన పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేస్తామన్నారు. రీజినల్ రింగ్ రోడ్ పనులు పూర్తయితే తెలంగాణ మరింతగా అభివృద్ధి చెందుతుందన్నారు. హైదరాబాద్ అభివృద్ధి కోసం అందరితో కలిసి పని చేసేందుకు సిద్ధంగా ఉన్నామని, నగర అభివృద్ధికి ఎంఐఎంతో కలిసి ముందుకు సాగుతామని చెప్పారు.

ఎన్నికల సమయంలోనే రాజకీయాలు అని, ఆ తర్వాత అభివృద్ధికి అందరితో కలిసి పని చేస్తామని అన్నారు. తెలంగాణలో చేయాల్సిన అభివృద్ధిపై తమ వాటా తమకు కావాలంటూ కేంద్రానికి వినతిపత్రాలు ఇచ్చామన్నారు. ఈనెల 11న ఎంఐఎం ఎంపీ, ఎమ్మెల్యేలు ఇతర ప్రభుత్వ అధికారులతో కలిసి సెక్రెటేరియట్‌లో అభివృద్ధిపై సమీక్ష నిర్వహిస్తామన్నారు. ఎమ్మెల్యే అక్బరుద్దీన్‌తో 35 ఏండ్ల సాన్నిహిత్యం ఉందన్నారు. మూసీ నదిలో కబ్జాలు అన్నింటినీ తొలగించి మరింతగా అభివృద్ధి చేస్తామన్నారు. ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు మాట్లాడుతూ.. పాత నగరమే మహానగరం అని ఇది మన అందరిదన్నారు. మలక్‌పేటలో ఐటీ టవర్ మార్కెట్ నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తామన్నారు. పాతబస్తీలో కూడా ఇన్ఫర్మేషన్ టెక్నాలజీని అభివృద్ధి చేసి ఉద్యోగ కల్పనకు కృషి చేస్తామన్నారు. నగరంలో ఎన్నో ఫ్లైఓవర్ బ్రిడ్జీలు ఉన్నా గత ప్రభుత్వం నిధులు ఇవ్వకపోవడంతో అభివృద్ధి జరగలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం వీటికి నిధులిచ్చి అభివద్ధి చేసిందన్నారు.

# ఏసీబీ కార్యాలయం వద్ద హైడ్రామా

(మొదటి పేజీ తరువాయి)



అసహనం వ్యక్తం చేస్తూ వెళ్లిపోయారు. వివరాల్లోకెళ్తే.. ఏసీబీ ఇచ్చిన నోటీసు మేరకు ఉదయం పది గంటల ప్రాంతంలో కేటీఆర్ తన నివాసం నుంచి ఇద్దరు న్యాయవాదులతో కలిసి బంజారాహిల్స్‌లోని ఏసీబీ కార్యాలయానికి చేరుకున్నారు. అప్పటికే ఏసీబీ కార్యాల యం వద్ద అధికారులు భారీ పోలీసు బందోబస్తును ఏర్పాటు చేశారు. కేటీఆర్ విచారణకు వస్తున్నారనే వార్తతో భారీ ఎత్తున బీఆర్ఎస్ శ్రేణులు కూడా అక్కడికి చేరుకునే అవకాశమున్నదని ముందస్తుగా ఈ బందోబస్తును అధికా రులు ఏర్పాటు చేశారు. కాగా, తన లాయర్లతో సహా ఏసీబీ కార్యాలయంలోకి వెళ్లబోయిన కేటీఆర్‌ను అక్కడున్న పోలీసులు నిలువరించారు. కేవలం మీరొక్కరు మాత్రమే లోనికి వెళ్లాలంటూ కేటీఆర్‌కు తెలిపారు. అయితే, లాయర్లను వెంట తీసుకుపోవటం తనకున్న హక్కనీ, ఇది రాజ్యాంగ పరంగా సంక్రమించిందని కేటీఆర్ అక్కడి అధికారులతో వాదించారు. అందుకు సమ్మతించని పోలీసు అధికారులు.. మీ ఒక్కరిని మాత్రమే లోనికి పంపించాలని పైఅధికారుల నుంచి ఆదేశాలున్నాయని ఆయనకు స్పష్టం చేశారు. కేటీఆర్ వెంట వచ్చిన లాయర్లు కూడా తమ క్లయింటు వెంట తాముండే అధికారమున్నదంటూ సముదాయించబోయారు. అందుకు పోలీసు అధికారులు ససేమిరా అనటంతో అక్కడ కేటీఆర్, పోలీసు అధికారుల మధ్య కొంత స్వల్ప వాదులాట జరిగింది. దాంతో, తన వెంట లాయర్లు వస్తేనే లోనికి వెళ్తాననీ, లేకపోతే తిరిగి వెళ్తానంటూ కేటీఆర్ స్పష్టం చేశారు. దాదాపు అరగంటకు పైగా ఏసీబీ కార్యాలయం ప్రధాన గేట్ల వద్ద ఈ వాతావరణం కొనసాగింది. చివరికి ఏసీబీ విచారణ అధికారి (ఐఓ) డీఎస్పీ మాజిద్ ఖాన్ పేరిట ఒక లేఖను రాసి కేటీఆర్ అందజేశారు. ఈ కేసుకు సంబంధించిన క్వాష్ పిటిషన్‌పై హైకోర్టులో తీర్పు రిజర్వ్ చేశారనీ, దానిపై ఏ సమయంలోనైనా తీర్పును న్యాయమూర్తి వెలువ రించనున్నారనీ, అయినప్పటికీ.. విచారణాధికారుల ముందు తాను హాజరు కావటానికి వచ్చానని కేటీఆర్ పేర్కొన్నారు. అలాగే, విచారణకు వచ్చే ముందు ఏసీబీ అధికారులు ఇచ్చిన నోటీసులో తనను ఎందుకు విచారణకు పిలుస్తున్నారో తెలపలేదనీ, ఆ వివరాలు తనకు అంద జేయాలని సూచించారు. అనంతరం అక్కడున్న మీడి యాతో కేటీఆర్ మాట్లాడుతూ.. తన వెంట లాయర్లను తీసుకు వెళ్లటం రాజ్యాంగపరంగా తనకున్న హక్కని అన్నా రు. ఒకవేళ తాను లాయర్లు లేకుండానే లోనికి వెళ్తే తానిచ్చిన స్టేట్‌మెంట్‌ను ఏసీబీ అధికారులు తారుమారు చేసి మీడియాకు లీక్ చేసే అవకాశమున్నదని ఆయన అను మానం వ్యక్తం చేశారు. ఇప్పటికే రాష్ట్ర పోలీసులు ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశంతో అరెస్టు చేసిన పట్నం నరేం దర్‌రెడ్డి నుంచి విచారణలో సేకరించిన అంశాలను తారుమారు చేసి మీడియాకు తప్పుడు లీకులిచ్చారనీ, అదే పరిస్థితి మరోసారి ఇక్కడ తన విషయంలో పునరావృ తమ య్యే ప్రమాదమున్నదని కేటీఆర్ ఆరోపించారు. ఇక్కడ తనను పిలిపించి తన నివాసంలో ఏసీబీ అధికారులు సోదాలు చేసే అవకాశమున్నదనీ, అక్కడ వెలుపల నుంచి తీసుకొచ్చిన పత్రాలను ఉంచి అవి తనవేనని చెప్పే ప్రమాదమున్నదని కూడా అనుమానం వ్యక్తం చేశారు. అనంతరం అక్కడి నుంచి తన లాయర్లతో సహా వెళ్లి పోయారు. ఈ వ్యవహారం సాగుతున్నంత సేపు ఏసీబీ కార్యా లయ పరిసరాల్లో స్వల్ప ఉద్రిక్త వాతావరణం నెలకొన్నది. ఈ నెల 9న తమ ఎదుట విచారణకు హాజరు కావాలంటూ మరో నోటీసును ఏసీబీ అధికారులు కేటీఆర్‌కు సాయంత్రం అందజేశారు. ఫార్ములా-ఈ కారు రేసుకు సంబంధించి విదేశీ కంపెనీతో చేసుకున్న ఒప్పందాలు, అందుకు హెచ్ఎండీఏ ద్వారా చెల్లించిన డబ్బులు, చెల్లింపులకు అనుసరించిన మార్గాలు తదితర అంశాలపై డాక్యుమెంట్లను, ఒప్పంద పత్రాలను ఆరోజు వెంట తీసుకురావాలని నోటీసులో కోరారు. అలాగే, వెంట లాయర్లను తీసుకురావొద్దని కూడా స్పష్టం చేశారు. విచా రణకు రావటానికి మరో తేదీని సూచించాలని కోరుతూ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) అధికారులకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ సోమవారం సమాచారాన్ని పంపించారు.



# నాలుగేండ్లలో 80 లక్షల ఇండ్ల నిర్మాణం

(మొదటి పేజీ తరువాయి)

సమీక్షా సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన విలేకరుల సమావేశంలో మంత్రి మాట్లాడుతూ హైదరాబాద్‌లో మాదిరిగానే వరంగల్ లోనూ ఎలక్ట్రిక్ బస్సులను నడిపించడానికి నేడు ప్రారంభోత్సవం చేశామని, రెండో విడత సంక్రాంతి లోపు మరిన్ని ఎలక్ట్రిక్ బస్సులు రానున్నాయన్నారు. దేశంలో టీజీఎస్‌ఆర్టీసీని మోడల్‌గా తీర్చిదిద్దే విధంగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. 2004-14 వరకు ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వంలో 25 లక్షల ఇందిరమ్మ ఇండ్లను కట్టించినట్టు చెప్పారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఈ పదేండ్లలో డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లను నిర్మిస్తామని చెప్పి కలలు కల్పించిందే తప్ప నిర్మించలేదని విమర్శించారు. ఈ ఏడాది కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గానికి 3,500 చొప్పున 4.5 లక్షల ఇండ్లను మంజూరు చేస్తున్నట్టు చెప్పారు. వాటిని జనవరి 31లోపు అర్హులైన పేదలందరికీ అందజేస్తామన్నారు. ప్రజాపాలన లో రాష్ట్ర వ్యాప్తంగా 80 లక్షల మంది ఇందిరమ్మ ఇండ్ల కోసం దరఖాస్తు చేసుకున్నారని, ఇప్పటికే ఇంటింటి సర్వే నిర్వహించి 65 లక్షల మంది వివరాలను యాప్‌లో అప్‌లోడ్ చేసినట్టు తెలిపారు. దరఖాస్తు చేసుకున్న ఏ ఒక్కరూ అభద్రతకు లోనుకావద్దన్నారు. దరఖాస్తు చేసుకోని వారు ఎంపీడీఓ కార్యాలయంలో ఆఫ్‌లైన్‌లో చేసుకోవాలని, అధికారులు వెంటనే వాటిని యాప్‌లో నమోదు చేస్తారని తెలిపారు. అలాగే, గత ప్రభుత్వం మొండి గోడలతో వదిలేసిన 1.5 లక్షల డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లను పూర్తి చేసి లబ్దిదారులకు అందిస్తామని తెలిపారు. నిర్మించి వదిలేసిన ఇండ్లను అర్హులకు కేటాయించి, మరమ్మతులకయ్యే ఖర్చును ఆ ఇంటి యజమానికి చెల్లిస్తామని అన్నారు.

### జనవరి 26 నుంచి రైతు భరోసా, కొత్త రేషన్‌కార్డులు

ఈ నెల 26వ తేదీ నుంచి రైతు భరోసా కింద ఎకరానికి రూ.12 వేలు ఇవ్వనున్నట్టు మంత్రి చెప్పారు. దేశంలో అలాగే భూమి లేని వ్యవసాయ కూలీలకు రూ.12 వేలు చెల్లిస్తామన్నారు. వరి పండించే రైతులకు భరోసా కల్పించేలా క్వింటాల్‌కు రూ.500 బోనస్‌గా చెల్లిస్తున్నట్టు తెలిపారు. అలాగే, 26వ తేదీ నుంచి రాష్ట్రంలో కొత్త రేషన్‌కార్డులను జారీ చేయడానికి దరఖాస్తులు స్వీకరించనున్నట్టు తెలిపారు. ఈ సమావేశంలో మంత్రులు కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్, రాష్ట్ర ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మెన్ సిరిసిల్ల రాజయ్య, వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, మేయర్ గుండు సుధారాణి, ఎమ్మెల్సీ బస్వరాజ్ సారయ్య, ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్‌రెడ్డి, రేవూరి ప్రకాశ్‌రెడ్డి, గండ్ర సత్యనారాయణ రావు, దొంతి మాధవరెడ్డి, కేఆర్ నాగరాజు, యశస్వినీరెడ్డి, హౌజింగ్ మేనేజింగ్ డైరెక్టర్ వీపీ గౌతమ్, హన్మకొండ, వరంగల్ జిల్లా కలెక్టర్లు పి.ప్రావీణ్య, సత్య శారద, కుడా చైర్మెన్ ఇనగాల వెంకట్రామి రెడ్డి, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కమిషనర్ అశ్విని తానాజి వాఖడే తదితరులు పాల్గొన్నారు.

### హైదరాబాద్‌తో సమానంగా వరంగల్ అభివృద్ధి

రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌తో సమానంగా వరంగల్ నగర అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని మంత్రి స్పష్టం చేశారు. వరంగల్ నగరం ప్రత్యేకతను సీఎం రేవంత్‌రెడ్డి గుర్తించి ప్రాధాన్యతని స్తున్నారని, అందులో భాగంగానే మొదటి ఏడాదిలోనే సీఎం రెండుసార్లు నగరాన్ని సందర్శించారని తెలిపారు. మొదటి పర్యటనలో నగరంలో చేయాల్సిన అభివృద్ధిపై స్థానిక ప్రజాప్రతినిధులతో చర్చించి వారి అభిప్రాయాలను తీసుకున్నారన్నారు. ఎయిర్‌పోర్ట్, అండర్ గ్రౌండ్ డ్రయినేజీ, ఇన్నర్, అవుటర్ రింగ్ రోడ్ల నిర్మాణం, కాకతీయ మెగా టెక్స్‌టైల్స్ పార్క్‌ను అన్ని విధాలుగా అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్‌చార్జి మంత్రిగా తనకు బాధ్యతలను అప్పగించారని చెప్పారు. రెండోసారి నగరానికి వచ్చిన సందర్భంలో రూ.6,000 కోట్లకుపైగా నిధులను మంజూరు చేశారన్నారు. 2041 మాస్టర్‌ప్లాన్‌కు ఆమోదం తెలిపినట్టు చెప్పారు. భద్రకాళి చెరువు పూడికతీత, వివిధ అభివృద్ధి పనులు, మౌలిక వసతుల కల్పనకు టెండర్లు పిలిచినట్టు తెలిపారు.

# నెలకు 4 వేల కోట్లు లోటు

(మొదటి పేజీ తరువాయి)



విస్తరించలేదు. పరిశ్రమల తోపాటు, వ్యాపార రంగంలోకి అడుగుపెట్టి భారతీయ యువతకు రోల్ మోడల్‌గా నిలిచారు. మా అమ్మమ్మ క్యాన్సర్‌తో చనిపోయారు. ఆ వ్యాధితో ఎవరూ చనిపోకూడదనే ఉద్దేశంతో తాతయ్య ఎన్టీఆర్ హైదరాబాద్‌లో బసవతారకం క్యాన్సర్ ఆసుపత్రిని ఏర్పాటు చేశారు. అప్పట్లో మొదట రతన్ టాటా విరాళంగా రూ.25 కోట్లు ఇచ్చారు. హుద్‌హుద్ తుఫాను సమయంలో సహకరించాలని కోరితే రూ.3 కోట్లు సాయమందించారు. విశాఖలో టీసీఎసను ఏర్పాటు చేస్తున్నారు. ఇందులో దాదాపు 10 వేల మందికి ఉద్యోగాలు కల్పించేలా అభివృద్ధి చేస్తున్నారు' అని తెలిపారు. ఉండి జడ్పీ హైస్కూల్, భీమవరం ఎస్ఆర్‌కేఆర్ కళాశాలల్లో విద్యార్థులతో మాట్లాడుతూ... 'విద్యార్థులు చదువుకోవడంతోపాటు కళాశాలల్లో మిత్రులను సంపాదించాలి. చంద్రబాబు అరెస్టు సమయంలో కళాశాల మిత్రులు నాకు ఎంతగానో అండగా నిలిచారు' అని అన్నారు. 'విద్యాలయాల్లో రాజకీయాలు ఉండకూడదు. అందుకే ఫ్లెక్సీల్లో రాజకీయ నాయకుల ఫొటోలు లేవు. పేర్లు లేవు. ఆ పిచ్చి మాకు లేదు. విద్యా సంస్థల్లో రాజకీయాల జోలికి పోము. అందుకే విద్యా శాఖను రాజకీయాలతో సంబంధం లేకుండా నడిపిస్తున్నాం. విద్యార్థుల అన్ని సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తున్నాం' అని లోకేశ్ చెప్పారు. ఈ సందర్భంగా జడ్పీ హైస్కూల్ విద్యార్థినులు... 'ప్లస్-2ని ఇంటర్‌లో విలీనం చేస్తున్నట్టు ఆంధ్రజ్యోతిలో వచ్చిన వార్త నిజమేనా? మాకు పాఠశాలల్లో ఇంటర్ ఉండదా?' అని మంత్రి లోకేశ్‌ను అడిగారు. 'ఆంధ్రజ్యోతి వాస్తవాన్నే రాసింది. అందులో తప్పులేదు. ప్లస్-2ని ఇంటర్ విద్యలో కలిపి అభివృద్ధి చేస్తాం. విద్యార్థుల ఇబ్బందులను తొలగిస్తాం' అని లోకేశ్ భరోసా ఇచ్చారు. 'తెలుగుదేశం పార్టీలో సామాన్యులకు పెద్దపీట వేస్తాం. రాష్ట్ర, జాతీయ స్థాయి రాజకీయాల్లో అందరూ ఎదగాలి. పార్టీ అటువంటి అవకాశాలను కల్పిస్తుంది. జాతీయ ప్రధాన కార్యదర్శి హోదా నుంచి తప్పుకోవాలనుకుంటున్నా. ఇప్పటికే మూడుసార్లు ఆ పదవిలో కొనసాగా. మున్ముందు ఇతరులకు అవకాశం ఇవ్వాలని భావిస్తున్నాం. పార్టీ పదవుల్లో సామాన్యులకు అవకాశం కల్పిస్తాం' అంటూ లోకేశ్ కార్యకర్తలకు భరోసా కల్పించారు. రఘురామరాజు నివాసంలో ఉత్తమ కార్యకర్తలతో సమావేశమైన ఆయన... ప్రతి ఒక్కరూ పార్టీలో అవకాశాన్ని అందిపుచ్చుకోవాలని సూచించారు. 'రాష్ట్రంలో కూటమిని విడదీసే పనిలో సైకో జగన్ ఉన్నాడు. కూటమిలో మిస్ ఫైర్, క్రాస్ ఫైర్, విడాకులు ఉండవు. సైకో కుయుక్తులు సాగవు' అని లోకేశ్ అన్నారు. భీమవరంలో కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాస్ వర్మను పరామర్శించిన అనంతరం కూటమి నాయకులతో మంత్రి లోకేశ్ సమావేశమయ్యారు. 'సమన్వయంతో కూటమి ముందుకు వెళ్లాలి. లేదంటే సైకో పాలన మళ్లీ వచ్చేస్తుంది. సైకో మళ్లీ వస్తే రాష్ట్రం సర్వ నాశనమైపోతుంది' అని కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాస్ వర్మ అన్నారు.



## అమెరికాను వణికిస్తున్న మంచు తుఫాన్


అమెరికాలోని మధ్య, దక్షిణాది రాష్ట్రాల నుంచి తూర్పు తీరం వరకు సోమవారం తీవ్రమైన మంచు తుఫాను, రక్తం గడ్డ కట్టే చలి జన జీవనాన్ని అతలాకుతలం చేశాయి. రోడ్లపై మంచు నిలిచిపోవడంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. ప్రయాణించాలంటే ప్రమాదకర పరిస్థితులు ఏర్పడ్డాయి. దీంతో అనేక రాష్ట్రాల్లో ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలను మూసివేశారు. కెంటకీ, ఇండియానా, వర్జీనియా, వెస్ట్ వర్జీనియా, ఇలినాయిస్, మిస్సోరీలలో సుమారు 3 లక్షల మంది విద్యుత్తు సరఫరా లేకపోవడంతో ఇబ్బందులు పడ్డారు.

పెంపుడు జంతువుల ఓనర్లపై జరిమానాలు చట్ట విరుద్ధం అపార్ట్‌మెంట్ల ప్రాంగణాల్లో పెంపుడు జంతువుల యజమానులపై అపార్ట్‌మెంట్ యజమానుల సంఘం ఆంక్షలు విధించడం చట్ట విరుద్ధమని ఓ చెన్నై కోర్టు తీర్పుచెప్పింది.



## పెంపుడు జంతువుల ఓనర్లపై జరిమానాలు చట్ట విరుద్ధం

అపార్ట్‌మెంట్ల ప్రాంగణాల్లో పెంపుడు జంతువుల యజమానులపై అపార్ట్‌మెంట్ యజమానుల సంఘం ఆంక్షలు విధించడం చట్ట విరుద్ధమని ఓ చెన్నై కోర్టు తీర్పుచెప్పింది. తిరువన్మియూర్ అపార్ట్‌మెంట్ ఓనర్స్ అసోసియేషన్ చేసిన అలాంటి తీర్మానాన్ని చట్ట విరుద్ధంగా పేర్కొంది. అలాంటి చర్యలు పెంపుడు జంతువుల యజమానుల హక్కులను ఉల్లంఘిస్తాయని చెప్పింది. మనోరమ (78) అనే వృద్ధురాలు వేసిన కేసు విచారణ సందర్భంగా కోర్టు ఈ వ్యాఖ్యలు చేసింది . అత్రియం ఓనర్స్ అసోసియేషన్ పెంపుడు జంతువులను లిఫ్టలలో తీసుకెళ్లడంపై నిషేధం విధించిందని.. పెంపుడు జంతువులు మల విసర్జన చేస్తే జరిమానాలు విధిస్తున్నదని మనోరమ నిరుడు జూలైలో సిటీ సివిల్ కోర్టును ఆశ్రయించారు. అక్కడ పిటిషన్ కొట్టేయడాన్ని పై కోర్టులో ఆమె సవాల్ చేశారు. అక్కడ విచారణ సందర్భంగా జడ్జి అబ్రహాం లింకన్ మాట్లాడుతూ పెంపుడు జంతువుల వ్యర్థాల నిర్వహణపై స్కూప్-ది-పూప్(ఎప్పటికప్పుడు ఒక డబ్బాలో విసర్జితాలను సేకరించడం) లాంటి ఆచరణీయ పరిష్కారాలను అమలు చేయాలని సూచించారు.




## అమెరికాలోనే హెచ్1బీ రెన్యువల్ పైలట్ ప్రాజెక్ట్ సక్సెస్.. ఈ ఏడాదే అమలు

అమెరికాలో ఉద్యోగాలు చేస్తున్న భారతీయులకు త్వరలో వీసా కష్టాలు తీరనున్నాయి. హెచ్-1బీ వీసాల పునరుద్ధరణ కోసం వారు భారత్‌కు తిరిగి రావాల్సిన అవసరం లేకుండా అక్కడే రెన్యువల్ చేసుకునే సదుపాయాన్ని కల్పించబోతున్నట్టు న్యూఢిల్లీలోని అమెరికా రాయబార కార్యాలయం వెల్లడించింది. ప్రస్తుతం అమెరికాలో పనిచేస్తూ వీసాల పునరుద్ధరణ కోసం స్వదేశానికి రావాలనుకుంటున్న ఎంతో మంది భారత వృత్తి నిపుణులకు వరంలా నిలిచే ఈ కార్యక్రమం ఈ ఏడాదిలోనే అమలులోకి వచ్చే అవకాశం ఉన్నది. అమెరికాలో హెచ్-1బీ వీసాల కోసం ఇప్పటికే ప్రయోగాత్మకంగా చేపట్టిన కార్యక్రమం (పైలట్ ప్రోగ్రామ్) విజయవంతంగా ముగియడంతో ఈ కార్యక్రమాన్ని అధికారికంగా అందుబాటులోకి తీసుకురానున్నారు. ఈ ఏడాది అమెరికా బేస్డ్ వీసా రెన్యువల్ కార్యక్రమాన్ని అధికారికంగా ఏర్పాటు చేసేందుకు కసరత్తు చేస్తున్నట్టు అమెరికా తెలిపింది.

## కారుణ్య మరణానికి అనుమతించండి
## కర్ణాటక గవర్నర్‌ను కోరిన ఓ చిన్న స్థాయి కాంట్రాక్టర్



కర్ణాటకలో కాంగ్రెస్ సర్కారు తీరుతో విసిగిపోయిన ఓ చిన్న స్థాయి కాంట్రాక్టర్ దీనస్థితిలో గవర్నర్ థావర్‌చంద్ గెహ్లాట్‌కు లేఖ రాశారు. అప్పు చేసి చేపట్టిన పనులకు ప్రభుత్వం బిల్లులు చెల్లించడం లేదని, తన కారుణ్య మరణానికి అనుమతించాలని గవర్నర్‌కు లేఖ రాశారు. దేవనగరెకు చెందిన మహమ్మద్ మఝూర్ అనే కాంట్రాక్టరు 2022, 2023లో కర్ణాటక ప్రజా పనుల శాఖకు సంబంధించిన అభివృద్ధి పనులు చేశారు. ఇందుకు సంబంధించి ఆయనకు రూ.25 లక్షల బిల్లులను ప్రభుత్వం చెల్లించాల్సి ఉంది. పనులు పూర్తి చేసినా, అధికారుల పరిశీలన పూర్తయినా తనకు బిల్లులు చెల్లించడం లేదని కాంట్రాక్టురు ఆరోపిస్తున్నారు. ఆర్థిక ఇబ్బందుల్లో కూరుకుపోయానని, తనకు మరణం తప్ప మరో మార్గం లేదని గవర్నర్‌కు రాసిన లేఖలో పేర్కొన్నారు.

కాంట్రాక్టర్ లేఖపై కేంద్రమంత్రి, జేడీఎస్ నేత కుమారస్వామి స్పందించారు. సిద్ధరామయ్య ప్రభుత్వంపై 'ఎక్స్'లో ఆయన తీవ్ర విమర్శలు చేశారు. కాంగ్రెస్‌ది 60% కమీషన్ ప్రభుత్వమని ఆరోపించారు. ఈ ప్రభుత్వం లో భారీగా లంచాలు డిమాండ్ చేస్తున్నారని కాంగ్రెస్‌తో సంబంధాలున్న కాంట్రాక్టర్లు సైతం ఆరోపిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. కాంట్రాక్టరుకు బకాయిలు చెల్లిస్తారా? ఆయన కారుణ్య మరణానికి అనుమతిస్తారా? అని ముఖ్యమంత్రి సిద్ధరామయ్యను ఆయన ప్రశ్నించారు.

## భారత్‌లో హెచ్‌ఎంపీవీ కలకలం
# దేశంలో ఆరు పాజిటివ్ కేసులు నమోదు

**అహ్మదాబాద్‌లో 1, బెంగళూరులో 2, చెన్నైలో 2 పాజిటివ్ కేసులు నమోదు**

**బాధితులంతా శిశువులే**

**దవాఖానల్లో ఐదుగురు, ఒకరు డిశ్చార్జ్**

**ఆందోళన అవసరం లేదు: కేంద్రమంత్రి నడ్డా**



చైనాలో వేగంగా వ్యాపిస్తున్న హ్యూమన్ మెటాన్యుమోవైరస్(హెచ్‌ఎంపీవీ) కలకలం భారత్‌లోనూ మొదలయ్యింది. దేశంలో ఐదు హెచ్‌ఎంపీవీ పాజిటివ్ కేసులు నమోదయ్యాయి. బెంగళూరులో రెండు కేసులను ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రిసెర్చ్(ఐసీఎంఆర్) గుర్తించినట్టు సోమవారం ఉదయం కేంద్ర ఆరోగ్య శాఖ ప్రకటించింది. శ్వాసకోశ వైరస్‌లపై దేశవ్యాప్తంగా చేపట్టిన సాధారణ పర్యవేక్షణలో ఈ కేసులు గుర్తించినట్టు ఐసీఎంఆర్ వెల్లడించింది. ఆ తర్వాత అహ్మదాబాద్‌లో ఒకటి, చెన్నైలో మరో రెండు కేసులు వెలుగులోకి వచ్చాయి. హెచ్‌ఎంపీవీ పాజిటివ్‌గా గుర్తించిన బాధితులంతా చిన్నారులే. బెంగళూరులోని బాప్టిస్ట్ హాస్పిటల్‌లో చేరిన మూడు నెలల ఆడశిశువుకు హెచ్‌ఎంపీవీని గుర్తించగా, ప్రస్తుతం దవాఖాన నుంచి డిశ్చార్జ్ అయి కోలుకుంటున్నది. మిగతా వారు దవాఖానల్లో చికిత్స పొందుతున్నారు. బెంగళూరులో హెచ్‌ఎంపీవీ బారినపడ్డ ఇద్దరు చిన్నారులు ఇటీవల బ్రాంకోన్యుమోనియాకు గురయ్యారు. బాధిత చిన్నారులు, వారి కుటుంబసభ్యులెవరూ ఇటీవలికాలంలో ఇతర ప్రాంతాలు, దేశాల్లో పర్యటించలేదని అధికార వర్గాలు గుర్తించాయి.

### హెచ్‌ఎంపీవీ ప్రపంచమంతా ఉన్నదే: ఐసీఎంఆర్

హెచ్‌ఎంపీవీ ఇప్పటికే భారత్ సహా ప్రపంచవ్యాప్తంగా ఉన్నదని, ఈ వైరస్‌తో సంబంధమున్న శ్వాసకోశ సమస్యల కేసులు అనేక దేశాల్లో నమోదవుతున్నాయని ఐసీఎంఆర్ ఒక ప్రకటనలో తెలిపింది. తమ వద్ద ఉన్న ప్రస్తుత సమాచారంతో పాటు ఇంటిగ్రేటెడ్ డిసీజ్ సర్వైలెన్స్ ప్రోగ్రామ్(ఐడీఎస్‌పీ) డాటా ప్రకారం చూస్తే దేశంలో ఇన్‌ఫ్లుయెంజా లాంటి అనారోగ్య సమస్యల(ఐఎల్‌ఐ) లేదా తీవ్ర శ్వాసకోస సమస్య(ఎస్‌ఏఆర్‌ఐ) కేసుల సంఖ్య అసాధారణంగా ఏమీ పెరగలేదని వెల్లడించింది. కాగా, హెచ్‌ఎంపీవీ వైరస్ కొత్తదేమీ కాదని కర్ణాటక వైద్యశాఖ మంత్రి దినేశ్ గుండూరావు పేర్కొన్నారు. బాధిత శిశువులు ఎక్కడా ప్రయాణించలేదని, కాబట్టి ఇది బయటి నుంచి వచ్చిన వైరస్ కాదని అన్నారు. చైనాలో ఉన్నది కొత్త వేరియంట్ కావొచ్చని అభిప్రాయపడ్డారు.

### అప్రమత్తమైన రాష్ట్రాలు

హెచ్‌ఎంపీవీ కేసులు పెరుగుతున్న నేపథ్యంలో ఎదురయ్యే వైద్యపరమైన సవాళ్లను ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండేందుకు కర్ణాటక, మహారాష్ట్ర, ఢిల్లీ ప్రభుత్వాలు సోమవారం మార్గదర్శకాలను జారీ చేశాయి. బెంగళూరులో రెండు హెచ్‌ఎంపీవీ కేసుల నేపథ్యంలో 'ఆందోళన వద్దు.. అప్రమత్తంగా ఉందాం' అంటూ కర్ణాటక అడ్వైజరీ జారీ చేసింది. జనం ఎక్కువ ఉన్న చోట్ల మాస్కులు ధరించాలని ప్రజలకు సూచించింది. హెచ్‌ఎంపీవీ కొత్త వైరస్ కాదని, దేశంలో శ్వాసకోశ ఇన్‌ఫెక్షన్లు అసాధారణంగా పెరగలేదని కేంద్ర ఆరోగ్య మంత్రి జేపీ నడ్డా పేర్కొన్నారు. ప్రభుత్వం అప్రమత్తంగా ఉందని, ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ప్రజలకు వీడియో మెసేజ్ ద్వారా సూచించారు. కాగా, హెచ్‌ఎంపీవీతో పాటు ఇన్‌ఫ్లూయెంజా ఏ, మైకోప్లాస్మా న్యుమోనియా, కొవిడ్-19 కేసులు వేగంగా వ్యాపిస్తున్న నేపథ్యంలో చైనా స్టేట్ ఆఫ్ ఎమర్జెన్సీని ప్రకటించింది.

### ఇదేమీ కొత్త వైరస్ కాదు

ప్రతి శీతాకాలంలో ఈ కేసులు వస్తుంటాయని, నవంబర్ నుంచి తమ దవాఖానలో మూడు హెచ్‌ఎంపీవీ కేసులు గుర్తించామని, ఇవన్నీ తేలికపాటి వైరస్ కేసులేనని కోల్‌కతాలోని పీర్‌లెస్ హాస్పిటల్ సీఈవో సుదీప్త మిత్ర పేర్కొన్నారు. హెచ్‌ఎంపీవీ పట్ల ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఢిల్లీ ఎయిమ్స్ ఇంటర్నల్ మెడిసిన్ అడిషనల్ ప్రొఫెసర్ డాక్టర్ నీరజ్ నిశ్చల్ తెలిపారు. కొవిడ్-19తో హెచ్‌ఎంపీవీని పోల్చవద్దని, కొవిడ్-19 అనేది పూర్తిగా కొత్త వైరస్ అని, దానిపై పోరాడగల రోగ నిరోధక శక్తి అప్పుడు ఎవరిలో లేదని అన్నారు. హెచ్‌ఎంపీవీ 2001 నుంచి ఉన్నదేనని చెప్పారు. పదేండ్ల వయసు వచ్చే నాటికి చాలావరకు పిల్లల్లో హెచ్‌ఎంపీవీకి వ్యతిరేకంగా పోరాడే రోగనిరోధక శక్తి అభివృద్ధి చెందుతుందని చెప్పారు. కాగా, హెచ్‌ఎంపీవీకి వ్యాక్సిన్ లేకపోయినా కొవిడ్ వ్యాక్సిన్ మూడు డోసులు లేదా ఫ్లూ వ్యాక్సిన్ తీసుకున్న వారిలో హెచ్‌ఎంపీవీని ఎదుర్కొనే రోగ నిరోధక శక్తి ఉంటుందని బెంగళూరులోని హెచ్‌సీజీ హాస్పిటల్ ఆంకాలజిస్ట్ విశాల్ తెలిపారు.

## రైతు నేతలతో భేటీకి రాష్ట్రపతి నిరాకరణ
## సమయాభావమే కారణమన్న రాష్ట్రపతి భవన్



సమయాభావం కారణాన్ని చూపుతూ సంయుక్త కిసాన్ మోర్చా(ఎస్కేఎం) ప్రతినిధులతో సమావేశానికి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము నిరాకరించారు. పంటలకు గిట్టుబాటు ధరలు, పెరుగుతున్న పెట్టుబడి ఖర్చులు, రుణభారం తదితర సమస్యలకు పరిష్కారం చూపేందుకు జోక్యం చేసుకోవాలని కోరేందుకు రాష్ట్రపతి ముర్ముతో భేటీకి ఎస్కేఎం ప్రతినిధులు సోమవారం సమయం కోరారు. సమయం కేటాయించాలని కోరుతూ తాము చేసిన అభ్యర్థనకు లిఖితపూర్వకంగా జవాబు ఇచ్చినందుకు ఎస్కేఎం రాష్ట్రపతికి ధన్యవాదాలు తెలిపింది. సమయాభావం కారణంగా రైతుల ప్రతినిధులను కలుసుకోవడానికి ఆమె నిరాకరించడం పట్ల ఎస్కేఎం అసంతృప్తి వ్యక్తం చేసింది. ప్రధాని మోదీ, సుప్రీంకోర్టు పరిష్కరించలేక పోయిన ఈ ప్రతిష్టంభనను తొలగించి, గత 41 రోజులుగా నిరాహారదీక్ష చేస్తున్న రైతు నాయకుడు జగ్జీత్ సింగ్ దల్లేవాల్ ప్రాణాలను కాపాడేందుకు నిర్మాణాత్మక చర్యలు చేపట్టేందుకు వీలుగా రైతుల ఆందోళన విషయంలో జోక్యం చేసుకోవాలన్న తమ అభ్యర్థనను రాష్ట్రపతి భవన్ సమీక్షించగలరని ఎస్కేఎం ఆశాభావం వ్యక్తం చేసింది. సామరస్యపూర్వక పరిష్కారం కనుగొనాల్సిన బాధ్యత రాష్ట్రపతిపై ఉందని పేర్కొంది.

## నిమిష ప్రియ మరణ శిక్షపై ట్విస్ట్



ఇండియన్ నర్స్ నిమిష ప్రియకు మరణ శిక్ష విధిస్తూ యెమెన్‌లోని కోర్టు ఇచ్చిన తీర్పును యెమెన్ ప్రెసిడెంట్ రషద్ అల్ అలిమి ఆమోదించలేదని ఆ దేశ ఎంబసీ సోమ వారం తెలిపింది. ఈ తీర్పును ప్రెసిడెంట్ ర్యాటిఫై చేసినట్లు వార్తలు వచ్చిన నేపథ్యంలో ఈ వివరణ ఇచ్చింది. ఈ కేసును హౌతీ మిలీషియా పర్యవేక్షించిందని, అందువల్ల ప్రెసిడెన్షియల్ లీడర్‌షిప్ కౌన్సిల్ చైర్మన్ రషద్ అల్ అలిమి ఈ జడ్జిమెంట్‌ను ర్యాటిఫై చేయలేదని ఎంబసీ వెల్లడించింది. నిమిష ప్రియ కేరళలోని పాలక్కాడ్ జిల్లాకు చెందినవారు. ఆమె 2017లో ఓ యెమెన్ పౌరుడిని హత్య చేసినట్లు రుజువైంది. ఆమె ప్రస్తుతం యెమెన్ రాజధాని సనాలోని ఓ జైలులో ఉన్నారు.

## కెనడా ప్రధానిగా ట్రూడో రాజీనామా..!



కెనడా రాజకీయాల్లో కుదుపు చోటు చేసుకుంది. కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో సోమవారం తన పదవికి రాజీనామా చేశారు. తన నాయకత్వంపై లిబరల్ పార్టీలోనూ, ప్రభుత్వంలోనూ అసంతృప్తి పెరిగిపోతుండటంతో అర్ధంతరంగా ఆయన ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ట్రూడో క్యాబినెట్ నుంచి ఆర్థిక మంత్రి వైదొలగడంతో ఆయన ప్రభుత్వంలో సంక్షోభం పతకా స్థాయికి చేరుకుంది. లిబరల్ పార్టీ కొత్త నాయకుడ్ని ఎన్నుకునే వరకూ ప్రధానిగా కొనసాగుతానని ట్రూడో స్పష్టం చేశారు. అంతర్గత సమస్యల వల్ల తదుపరి ఎన్నికలు జరిగే వరకూ నాయకుడిగా కొనసాగలేనని జస్టిన్ ట్రూడో చెప్పారు. పోరాటంలో వెనక్కు తగ్గడం అంత తేలికేం కాదన్నారు. ప్రత్యేకించి కెనడా పౌరులు, పార్టీ, దేశానికి చాలా ముఖ్యం అన్నారు. ప్రజాస్వామ్యంలో కెనడియన్ల ప్రయోజనాల పరిరక్షణకు తాను ప్రధానిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నానని చెప్పారు. ప్రధానిగా జస్టిన్ ట్రూడో రాజీనామాతో ఈ నెల 27న ప్రారంభం కానున్న పార్లమెంట్ సమావేశాలు మార్చి 24 వరకూ వాయిదా పడ్డాయి. ఈ మూడు నెలల కాలంలో తదుపరి లిబరల్ పార్టీ నాయకుడ్ని ఎన్నుకోవడానికి సమయం సరిపోతుందని భావిస్తున్నారు. దేశంలోని మూడు ప్రధాన ప్రతిపక్షాలు ఈ నెల 27 నుంచి ప్రారంభం కానున్న పార్లమెంట్ సమావేశాల్లో ప్రభుత్వంపై అవిశ్వాస తీర్మానం ప్రవేశ పెట్టడానికి సిద్ధం కావడంతో ట్రూడో రాజీనామాకు ప్రాధాన్యం ఏర్పడింది.

## జార్ఖండ్‌లో మహిళలకు 2,500

జార?ండ్ అసెంబ్లీ ఎన్నికల సమయంలో మహిళలకు ఇచ్చిన వాగ్దానాన్ని హేమంత్ సొరేన్ సర్కార్ నెలరోజుల్లోనే నిలబెట్టుకుంది. మహిళలకు నగదు సాయం కింద నెలకు రూ.2,500 అందజేసే 'మాయీ సమ్మాన్ యోజన' పథకాన్ని సొరేన్ సర్కార్ సోమవారం ప్రారంభించింది. రాష్ట్రవ్యాప్తంగా లబ్ధిదారులైన 56.61 లక్షల మంది మహిళల బ్యాంక్ ఖాతాల్లోకి రూ.1,415 కోట్లను బదిలీ చేసింది. 2024 నవంబర్ 28న ఏర్పడ్డ సొరెన్ సర్కార్, నెలరోజుల్లో పథకాన్ని అమలుజేసేందుకు (డిసెంబర్ 28న) ఏర్పాట్లు చేసింది. అయితే మాజీ ప్రధాని మన్మోహన్ కన్నుమూయటంతో 'మాయీ సమ్మాన్' జనవరి 6కి వాయిదా పడింది.

# 8 మంది జవాన్లు మృతి.. ఛత్తీస్‌గఢ్‌లో నక్సల్స్ దారుణం



ఛత్తీస్‌గఢ్‌లో మావోయిస్టులు దారుణానికి పాల్పడ్డారు. నక్సల్స్ అమర్చిన ఐఈడీ పేలడంతో 8 మంది జవాన్లు, ఓ డ్రైవర్ ప్రాణాలు కోల్పోయారు. బీజాపూర్ జిల్లాలో సోమవారం ఈ దుర్ఘటన చోటుచేసుకుంది. గడచిన రెండేళ్లలో మొదటిసారి మావోయిస్టులు భద్రతా దళాలపై పెద్ద ఎత్తున విరుచుకుపడ్డారు. ఐజీ(బస్తర్ రేంజ్) సుందర్‌రాజ్ పీ తెలిపన వివరాల ప్రకారం.. బీజాపూర్ జిల్లాలో డీఆర్‌జీ భద్రతా దళాలు పఖంజూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో సంయుక్తంగా ఆపరేషన్స్ ముగించుకుని తమ స్కార్పియో వాహనంలో వెనుదిరిగాయి. ఈ క్రమంలో కుట్రు పోలీస్‌స్టేషన్ పరిధిలోని అంబేలి గ్రామ సమీపంలోకి వాహనం చేరుకోగానే అక్కడ మావోయిస్టులు అమర్చిన మందుపాతర పేలి భారీ విస్ఫోటం జరిగింది. దీంతో జవాన్లు ప్రయాణిస్తున్న వాహనం ఒక్కసారిగా గాల్లోకి ఎగిరి పక్కనే ఉన్న చెట్లపై ముక్కలుగా పడింది. అందులో ఉన్న డ్రైవర్‌తోపాటు 8 మంది జవాన్లు ప్రాణాలు కోల్పోయారు. మరికొందరు జవాన్లు తీవ్రంగా గాయపడ్డారు. దీంతో సమాచారం తెలుసుకున్న భద్రతా దళాలు ఘటనా స్థలానికి చేరుకుని క్షతగాత్రులను వైద్య సేవల కోసం దవాఖానకు తరలించాయి. ఘటనా స్థలానికి సమీపంలో ఉన్న అటవీ ప్రాంతాల్లో వందల సంఖ్యలో భద్రతా దళాలు గాలింపు నిర్వహిస్తున్నాయి. మావోయిస్టులు లక్ష్యంగా చేసుకున్న భద్రతా దళాలు జనవరి 3 నుంచి మూడు రోజులుగా నారాయణ్‌పూర్, దంతేవాడ, బీజాపూర్ జిల్లాల సరిహద్దుల్లో నక్సల్స్ వ్యతిరేక ఆపరేషన్ నిర్వహించినట్టు ఐజీ తెలిపారు. గత మూడు రోజుల ఆపరేషన్‌లో ఐదుగురు నక్సలైట్లు, ఓ డీఆర్‌జీ హెడ్ కానిస్టేబుల్ మరణించారని ఆయన చెప్పారు. దక్షిణ అబూజ్‌మడ్‌లోజరిగిన ఆపరేషన్‌లో దంతేవాడ, బీజాపూర్, బస్తర్, కొడగావ్, నారాయణ్‌పూర్‌కు చెందిన సిబ్బందితోపాటు ఎస్‌టీఎఫ్ సిబ్బంది పాల్గొన్నారని ఆయన తెలిపారు. ఆపరేషన్ అనంతరం పెట్రోలింగ్ బృందాలు బెద్రే(బీజాపూర్) చేరుకున్నాయని, అక్కడి నుంచి వేర్వేరు వాహనాలలో ఆయా జిల్లా ప్రధాన కార్యాలయాలకు బయల్దేరాయని దక్షిణ బస్తర్ డీఐజీ కమలోచన్ కాశ్యప్ తెలిపారు. దంతేవాడ డీఆర్‌జీ, బస్తర్ ఫైటర్స్ సిబ్బంది ప్రయాణిస్తున్న వాహనాన్ని ఐఈడీతో నక్సలైట్లు పేల్చివేశారని ఆయన తెలిపారు.



తేదీ 06/01/2025 సోమవారం రోజున జిల్లా పెన్షన్ల సంఘం అధ్యక్షులు పెండ్యాల కేశవరెడ్డి గారి అధ్యక్షతన సమావేశమై గౌరవ జిల్లా కలెక్టర్ శ్రీమతి పమేలా సత్పతి గారిని కలిసి పెన్షనర్ల సంఘం 2025 క్యాలెండర్ ను వారి చేతుల మీదుగా విడుదల చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి పెన్షనర్ల రాష్ట్ర అధ్యక్షులు శ్రీ గాజుల నరసయ్య టీఎన్జీవోల జిల్లా సంఘం అధ్యక్షులు దారం శ్రీనివాస్ రెడ్డి కార్యదర్శి లక్ష్మణరావు పెన్షన్ల జిల్లా సంఘం కార్యదర్శి ఎలదాసరి లింగయ్య కోశాధికారి నాగుల రాజారామ్ ఉపాధ్యక్షులు కనపర్తి నరసింహ చారి మక్సూద్ మిర్జా విశ్వనాథం జాయింట్ సెక్రటరీ బి మల్లయ్య ఆర్గనైజింగ్ సెక్రటరీ కనపర్తి సుధాకర్ ఎగ్జిక్యూటివ్ సభ్యులు ఎస్ అంజయ్య ఎం రాజయ్య బి అంజయ్య జి దయాకర్ పి చంద్రయ్య ఎం నరసయ్య జి శంకరయ్య కేర్ రామ బ్రహ్మాచారి మరియు జి వెంకటస్వామి గార్లు పాల్గొన్నారు

## రామ్ నగర్ ను భీమదేవరపల్లి లో ఉండాలి

**భీమదేవరపల్లి, జనవరి 6 ( ప్రజా తీర్పు విలేకరి )**



హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం రాంనగర్ ను విడదీయ వద్దని ఆ గ్రామ మాజీ సర్పంచ్ వెంకటయ్య ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. సోమవారం నాడు ఆయన మాట్లాడుతూ భీమదేవరపల్లి మండల కేంద్రానికి తమ గ్రామానికి సమీపంలో ఉందని అలాంటిది కొత్తకొండ మండలంలో విలీనం చేయడానికి ప్రయత్నాలు చేస్తున్నట్లు ప్రచారం జరుగుతుందని ఆయన ఆవేదన చెందారు తమ గ్రామ ప్రజల నువ్వు ఇబ్బంది పెట్టకూడదని ఆయన మంత్రి పొన్నం ప్రభాకర్కు విజ్ఞప్తి చేశారు





గత పది సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్న పంచాయతీరాజ్ కారుణ్య నియామకాలు ఎట్టకేలకు మోక్షం లభించింది. శనివారం 04-01-2025 రోజు జరిగిన క్యాబినెట్ సమావేశం లో పంచాయతీరాజ్ కారుణ్య నియామకాలకు ఆమోదం పొందడం జరిగింది. దీనికి ఆమోదం పొందడానికి, కారుణ్య నియామకాల కుటుంబాల్లో వెలుగులు నింపిన గౌరవ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి గారికి కేబినెట్ ఆమోదానికి కీలకపాత్ర పోషించిన పంచాయతీరాజ్ శాఖ మంత్రివర్యులు సీతక్క గారికి జిల్లా మంత్రులు అయిన పొన్నం ప్రభాకర్ గారికి మరియు దుద్దిల్ల శ్రీధర్ బాబు గారికి టీఎన్జీవో కరీంనగర్ జిల్లా ఆధ్వర్యంలో కారుణ్య నియామక అభ్యర్థులు పాలాభిషేకం చేయడం జరిగింది. దీర్ఘకాలికంగా పెండింగ్లో ఉన్న ఫైల్ ఆమోదం పొందడంతో అభ్యర్థులు హర్షం వ్యక్తం చేశారు స్వీట్లు పంపిణీ చేస్తూ వారి ఆనందాన్ని వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో టిఎన్జీవో జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు దారం శ్రీనివాస్ రెడ్డి గారు మరియు సంఘం లక్ష్మణ్ రావు గారు, నగర అధ్యక్షులు భరద్వాజ్ గారు, అభ్యర్థులు రాహుల్ రెడ్డి, భాగ్య, రఘురాం రెడ్డి, ఆదిత్య, సతీష్, అజిత్, నచికేత రెడ్డి, శ్రీరామ్, సౌజన్య, సీమ, షాహెబ్యాజ్



## చలో హైదరాబాద్

టీఎన్జీవో కేంద్ర సంఘం డైరీ మరియు క్యాలెండర్ 2025 ఆవిష్కరణ కొరకు కరీంనగర్ జిల్లా టీఎన్జీవోల సంఘం అధ్యక్షులు దారం శ్రీనివాస్ రెడ్డి గారి ఆధ్వర్యంలో హైదరాబాద్ సుమారుగా 150 మందితో బయలుదేరిన టీఎన్జీవోల సంఘం నాయకులు మరియు ఉద్యోగులు... ఈ కార్యక్రమంలో కార్యదర్శి సంగేం లక్ష్మణ్ రావు కేంద్ర సంఘం నాయకులు నాగుల నరసింహ స్వామి రాగి శ్రీనివాస్ సర్దార్ హర్మీంధర్ సింగ్ అసోసియేట్ అధ్యక్షులు ఓంటేల రవీందర్ రెడ్డి కోశాధికారి కిరణ్ కుమార్ రెడ్డి టౌన్ అధ్యక్షులు మారుపాక రాజేష్ భరద్వాజ్ నాయకులు పోలు కిషన్ ప్రసాద్ రెడ్డి సునీత సబితా శైలజ విజయలక్ష్మి మల్కా రాజేశ్వరరావు అరసవెల్లి రాజేశ్వరరావు కొండయ్య కరుణాకర్ లవ కుమార్ కమలాకర్ అజ్గర్ పాండురంగ అజయ్ తదితరులు పాల్గొన్నారు..

# సంక్రాంతికి ఊరెళ్తున్నారా.. అయితే ఈ జాగ్రత్తలు తప్పనిసరి..!

## బాలానగర్ సీఐ నర్సింహా రాజు

**కూకట్పల్లి, జనవరి 06(ప్రజాతీర్పు)**



సంక్రాంతి పండుగ పిల్లలకు సెలవులుండటంతో చాలా మంది ప్రయాణాలు చేస్తారు. ఇదే అదనుగా దొంగలు చేతివాటం ప్రదర్శిస్తారు. ఊళ్లకు వెళ్ళే వారు అప్రమత్తంగా ఉండాలని, ముందస్తుగా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సైబరాబాద్ కమీషనరేట్ పరధిలోని బాలానగర్ పోలీస్ స్టేషన్ సీఐ నర్సింహా రాజు ఓ ప్రకటనలో తెలిపారు. 'సంక్రాంతి పండుగ దృష్ట్యా చోరీల నియంత్రణకు అన్ని చర్యలు చేపట్టామని, ప్రజలను కూడా అప్రమత్తం చేస్తున్నమన్నారు. రాత్రి వేళల్లో వీధుల్లో గస్తీ ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ విషయంలో బాలానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రజలు కూడా జాగ్రత్తలు తీసుకోవాలని ఈ సందర్భంగా సీఐ నర్సింహా రాజు ప్రజలకు పలు సూచనలు చేశారు.

**సంక్రాంతికి ఊరెళ్లే వారికి పోలీసుల సూచనలు..**

సైబరాబాద్ కమిషనరేట్ లో పోలీసులు నిఘానేత్రం కింద ప్రజలు, కార్పొరేట్ కంపెనీల సీఎస్ఆర్ సహకారంతో ఇప్పటికే సీసీటీవీ లను ఇన్ స్టాల్ చేశారు. తద్వారా ఎన్నో సంచలనాత్మక నేరాలను ఛేదించామని, ప్రజలు కూడా తమ కాలనీలు, ఇళ్లు, పరిసరాలలో సీసీ కెమెరాలు అమర్చుకోవాలని సూచించారు. ఊరు వెళుతున్నప్పుడు పక్కింటివారికి ఇంటి పరిసరాలను గమనించమని చెప్పాలి విలువైన వస్తువులను స్కూటర్ డిక్కీల్లో, కారులలో పెట్టడం చేయరాదు. ద్విచక్రవాహనాలు, కారులను ఇంటి ఆవరణలోనే పార్కింగ్ చేయాలి, రోడ్లపై నిలుపరాదు. బీరువా, లాకర్ తాళాలను ఇంట్లో ఉంచరాదు, తమతోపాటే తీసుకెళ్లాలి. ఇంటికి తాళం వేసిన తర్వాత తాళం కనబడకుండా డోర్ కర్టెన్ వేయాలి. గ్రామాలకు వెళ్లే వారు ఇంట్లో ఏదో ఒక గదిలో లైటు వేసి ఉంచాలి. ఎక్కువ రోజులు విహారయాత్రల్లో ఉంటే పేపర్, పాల వారిని రావద్దని చెప్పాలి. పని మనుషులు ఉంటే రోజూ వాకిలి ఊడ్చమని చెప్పాలి. విలువైన వస్తువుల సమాచారాన్ని, వ్యక్తిగత ఆర్థిక విషయాలను ఇతరులకు చెప్పకూడదు. ఇంట్లో బంగారు నగలు, నగదు ఉంటే వాటిని బ్యాంకు లాకర్లలో భద్రపరుచుకోవడం క్షేమం. లేదా ఎక్కువ రోజులు ఊళ్లకు వెళ్లేవారు విలువైన వస్తువులను వెంట తీసుకెళ్లాలి. టైమర్తో కూడిన లైట్లను ఇంట్లో అమర్చుకోవాలి. బ్యాగుల్లో బంగారు నగలు డబ్బు పెట్టుకొని ప్రయాణం చేస్తున్నప్పుడు బ్యాగులు దగ్గరలో పెట్టుకోవాలి. బ్యాగు బస్సులో పెట్టి కిందికి దిగితే దొంగలు అపహరిస్తారు. ఇంటి డోర్కు సెంట్రల్ లాకింగ్ సిస్టంను ఏర్పాటు చేసుకోవడం సురక్షితం. హోమ్ సెక్యూరిటీ సిస్టం ద్వారా ఇంటర్నెట్ అనుసంధానం ఉన్న మీ మొబైల్ నుంచే మీ ఇంటిని ఎక్కడి నుంచి అయినా లైవ్/ప్రత్యక్షంగా చూసుకునే వీలుంది. ఇంటికి సంబంధించిన నాణ్యమైన సిసిటివి లు (షాయోమీ వంటి కంపెనీలు తక్కువ ధరకే) ఆన్లైన్/ మార్కెట్ లో అందుబాటులో ఉన్నాయి. హోమ్ సెక్యూరిటీ సర్వైలెన్స్ కు ఇవి ఎంతో ఉపయుక్తం. ఇంటి భద్రతాపరంగా ఇంటికి దృఢమైన, నాణ్యమైన తలుపులతో పాటు హై ఎండ్ గోద్రెజ్ హై సెక్యూరిటీ లాక్ సిస్టం ని వాడడం మంచిది. తాళం వేయడం కంటే గోద్రెజ్ డోర్ లాక్ చేయడం వల్ల ఇంట్లో మనుషులు ఉన్నారా? లేరా? అనేది తెలియదు. ఇళ్లకు తాళాలు వేసి ఊర్లకు వెళ్లేటప్పుడు చుట్టు పక్కల వారికి లేదా స్థానిక పోలీస్స్టేషన్కు సమాచారం అందించాలి. నమ్మకమైన సెక్యూరిటీ గార్డులను, వాచ్ మెన్ ను నియమించుకోవాలి. కాలనీవాళ్లు కమిటీలు వేసుకొని వాచ్మెన్లను, సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకకోవాలి. దూర ప్రాంతాలకు వెళ్లేవారు తమ ఇంటి చిరునామా, ఫోన్ నెంబర్ను సంబంధిత పోలీసు స్టేషన్ అధికారులకు తెలపాలి. దీంతో వారి వివరాలను రిజిస్టర్లో నమోదు చేసుకుని ఊర్లెల్లిన వారి ఇళ్లపై నిఘాను ఏర్పాటు చేస్తామని సీఐ నర్సింహా రాజు తెలిపారు. కొత్త వ్యక్తుల కదలికలపై 100 డయల్ లేదా సైబరాబాద్ పోలీసు వాట్సాప్ నెంబర్ 9490617444 కు సమాచారం ఇవ్వాలని కోరారు.



## దూది శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఉల్లాసంగా..ఉత్సాహంగా సంక్రాంతి సంబరాలు

**సిద్దిపేట జిల్లా ప్రజా తీర్పు ప్రతినిధి,,**

బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సిద్దిపేట నియోజకవర్గం ఇన్చార్జి దూది శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం సిద్దిపేట హైస్కూల్ గ్రౌండ్ లో నిర్వహించిన సంక్రాంతి సంబరాలు ఉల్లాసంగా.. ఉత్సాహంగా కొన సాగాయి. పల్లె వాతావరణన్ని ప్రతిబింబించేలా అలంకరించి సంక్రాంతి పండుగ సమయంలో నిర్వహించే పలు కార్యక్రమాలు ఆనందోత్సవాల మధ్య జరుపుకున్నారు. రంగురంగుల ముగ్గులు ఆ ముగ్గులపై గొబ్బెమ్మలు భోగిమంట ఆ మంట చుట్టు నృత్యాలు అంతే ఓకే కుటుంబంగా ఆనందంగా సంప్రదాయబద్ధంగా ముందస్తుగా సంక్రాంతిని ఆహ్వానించారు. సంక్రాంతి సంస్కృతిని తెలిపే విధంగా విద్యార్థుల వేషధారణలు గంగిరెద్దుల ఆటపాటలు ఆకట్టుకున్నాయి. పిండి వంటలు చేసి ప్రదర్శించారు. ముగ్గుల పోటీలు, సాంస్కృతిక ప్రదర్శనలో ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ పండగ సంస్కృతి సంప్రదాయాలు నేటి తరానికి చూపెట్టడం కోసం ఈ కార్యక్రమం చేపట్టామన్నారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బాసంగరి వెంకట్ కార్యక్రమం నిర్వాహకులు కటకం మానస, బొమ్మగోని పద్మ, గరిపల్లి తులసి,జోగిపర్తి హారిక,బుక్క స్వప్న,మద్ది అనిత,కోమరవెల్లి కళ్యాణి,పిన్న శిరీష,రాధిక తదితరులు పాల్గొన్నారు.

## హుస్నాబాద్లో మారుమూల పల్లెలకు తారు రోడ్లు

### రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

**భీమదేవరపల్లి, జనవరి 6( ప్రజా తీర్పు విలేఖరి )**

వచ్చే నాలుగేళ్లలో హుస్నాబాద్ నియోజకవర్గం లోని మారుమూల లోని అన్ని గ్రామాలకు తారు రోడ్లు వేయించడమే బాధ్యతగా పని చేస్తానని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. సోమవారం నాడు హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం కొత్తకొండ నుండి అంతక పేట గ్రామానికి వెళ్లే రహదారి నీ 25 కోట్ల రూపాయలతో డబుల్ రోడ్డు నిర్మాణానికి ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా కొత్తకొండ గ్రామపంచాయతీ కార్యాలయం సమీపంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ ఆధునిక సమాజంలో రవాణా వ్యవస్థ అతి ముఖ్యమైనదని, అందుచేత రోడ్ల నిర్మాణం ఉంటేనే రవాణా సౌకర్యం ఉంటుందని ఆయన అన్నారు. గ్రామీణ ప్రాంతా గ్రామాల నుండి మండల కేంద్రాలకు అటు నుండి జిల్లా కేంద్రలకు ప్రజలు వెళ్లడానికి అనువుగా రోడ్లను నిర్మించి ప్రజలకు అధికారులకు సమన్వయం మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు అయిలయ్య, రాజు, రవి, చంద్రశేఖర్, కనకయ్యలతోపాటు అన్ని గ్రామాల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు





## 15 వేలు ఇస్తమని రైతులను మోసం చేశారు !

### కాంగ్రెస్ అంటేనే మోసాలకు, నమ్మక ద్రోహానికి బ్రాండ్ అంబాసిడర్...

### బిజెపి పార్లమెంట్ కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్ రావు...

**తాండ్ర శరత్ రావు - కరీంనగర్, డిసెంబర్6**

రైతులకు పెట్టుబడి సహాయాన్ని పెంచుతామని, రైతుభరోసా కింద ఏటా ఎకరానికి రూ.15,000 ఇస్తామని ఆశలు పెట్టి ఏడాది కిందట కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి నేడు రూ .12 వేలు ఇస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను నిలువునా మోసం చేసిందని, కాంగ్రెస్ అంటేనే మోసానికి, నమ్మకద్రోహానికి బ్రాండ్ అంబాసిడర్ లాంటిదని బిజెపి కరీంనగర్ పార్లమెంటు కరీంనగర్ బోయినపల్లి ప్రవీణ్ రావు విమర్శించారు. సోమవారం కరీంనగర్ పార్లమెంటు కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికల సభల్లో ప్రతి చోట రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. "ఇప్పుడైతే 10 వేలు, మాకు ఓటేస్తే 15వేలు ఇస్తం" అని ఊరించిందని, కాంగ్రెస్ మేనిఫెస్టో , ఆరు గ్యారంటీల్లో ఈ పథకం వంద రోజుల్లో అమలు చేస్తామని ప్రకటించిందన్నారు. రైతాంగాన్ని అప్పుడు నమ్మించి ఓట్లు కొల్లగొట్టి గద్దెనెక్కారని, ఇప్పుడు మాటలు మారుస్తూ రైతులను దారుణంగా వంచిస్తున్నారని మండపడ్డారు. రైతుల ఆశలను కాంగ్రెస్ అడియాసలు చేసిందని, రైతు భరోసాను రైతు గుండెకోతగా మార్చారన్నారు. రైతు భరోసా కింద ఎకరానికి ప్రతి సీజన్లో రూ.7,500 చొప్పున ఇస్తామని చెప్పి, రూ.6 వేలకు కుదించారని విమర్శించారు. వాన కాలంలో ఎగ్గొట్టిన రైతు భరోసాను కూడా యాసంగితోపాటు కలిపి ఎకరానికి రూ.15 వేల చొప్పున చెల్లించాలని డిమాండ్ చేశారు. రుణమాఫీ సగం మందికి ఎగ్గొట్టడం ద్వారా అదొక చిల్లర నాటకంగా మార్చేశారని, బోనస్ ఇస్తామన్న హామీ ఉత్త బోగస్ గానే మిగిలిపోయిందన్నారు. పంటల బీమా పత్తా లేకుండా పోయిందని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు.

# జర్నలిస్టులకు ప్రత్యామ్నాయం డబ్ల్యూజేఐ మాత్రమే...

## అధ్యక్ష, కార్యదర్శులు రాణా ప్రతాప్, రావికంటి

**హైదరాబాద్, జనవరి, 6**



రాష్ట్రంలో ఇతర జర్నలిస్టు సంఘాలకు ప్రత్యామ్నాయం తామేనని, దేశ కార్మిక రంగంలోబలమైన శక్తిగా ఉన్న బిఎంఎస్ ఆధ్వర్యంలోని తమ సంఘం మాత్రమే జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి పెద్ద దిక్కులా నిలుస్తుందని వర్కింగ్ జర్నలిస్ట్ ఆఫ్ ఇండియా, తెలంగాణ రాష్ట్ర శాఖ, అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రాణా ప్రతాప్, రావికంటి శ్రీనివాస్ తెలిపారు. రాష్ట్రంలో సంఘ నిర్మాణం కోసం జరుగుతున్న ప్రయత్నాలు, త్వరలో నిర్వహించనున్న జర్నలిస్టుల రాష్ట్రస్థాయి పురస్కారాలు, అక్రిడిటేషన్ల సమస్యలపై అనుసరించాల్సిన విధానాలపై సోమవారం హైదరాబాదులో రాష్ట్ర బాధ్యులతో కలిసి చర్చించారు. యూనియన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు నందనం కృపాకర్, ఉపాధ్యక్షులు తాడూరు కరుణాకర్, కార్యదర్శి శివనాద్రి ప్రమోద్ కుమార్, గ్రేటర్ హైదరాబాద్ విభాగం అధ్యక్ష, కార్యదర్శులు బాలకృష్ణ, పవన్ఈ భేటీలో పాల్గొన్నారు. హైదరాబాద్ లోని పత్రికలు, ఎలక్ట్రానిక్ మీడియా ప్రధాన కార్యాలయాల్లో యాజమాన్య ప్రతినిధులు, ముఖ్య కార్యనిర్వహణాధి కారులను కలుసుకొని డబ్ల్యూజేఐ సిద్ధాంతాలను వివరించడం, జర్నలిస్టుల అవార్డులకు సంబంధించిన కార్యక్రమానికి వారి నుంచి సహకారం కోరడంలో హైదరాబాద్ శాఖ సభ్యుల కృషిని ప్రశంసించారు. గత రెండు రోజుల వ్యవధిలో కేంద్ర మంత్రులు జి కిషన్ రెడ్డి, బండి సంజయ్ కుమార్ లను కలుసుకొని అక్రిడిటేషన్ కమిటీలలో డబ్ల్యూజెఐ ప్రతినిధ్యం కోసంప్రభుత్వానికి సిఫారసు చేయాలన్న వినతికి వారు సానుకూలంగా స్పందించడాన్ని స్వాగతించారు. ఇప్పటికే యూనియన్ నాయకత్వం పర్యటించిన జిల్లాలలో సభ్యత్వ నమోదుప్రక్రియను వేగవంతం చేయడం, ఇంకా సంఘ కార్యకలాపాలు ప్రారంభించని జిల్లాలలో సమావేశాలు ఏర్పాటు చేయడమే లక్ష్యంగా కార్యవర్గంలోని సభ్యులు పనిచేయాలని సూచించారు. రాష్ట్ర రాజధాని కేంద్రంలో జర్నలిస్టుల స్థితిగతులు, వారిపై జరుగుతున్న దాడులు, నివారణ మార్గాలపై త్వరలో ఒక రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించాలన్న అభిప్రాయానికి వచ్చారు. 20 వరకు దరఖాస్తులకు ఆహ్వానం...జర్నలిస్టులలో ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకు, ఉత్తమ జర్నలిస్టులను ప్రోత్సహించేందుకు నిర్వహించనున్న రాష్ట్ర స్థాయి జర్నలిస్టుల పురస్కారాలకు ప్రింట్, ఎలక్ట్రానిక్, డిజిటల్ మీడియా జర్నలిస్టులు ఈనెల 20వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు. రాష్ట్రంలోని జర్నలిస్టులందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.



# లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో డాక్టర్ సుదర్శన్ రావుకి ఘన సన్మానం....!

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ప్రజా తీర్పు ప్రతినిధి (సందీప్) జనవరి 06**

అభయాంజనేయ స్వామి ఆలయ కమిటీ చైర్మన్గా బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ జి వి వి సుదర్శన్ రావు జయ భారతి దంపతులను లైన్స్ క్లబ్ ఆఫ్ భద్రాచలం ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా లైన్స్ క్లబ్ అధ్యక్షులు చిట్టినీడు రామలింగేశ్వర రావు మాట్లాడుతూ సుదర్శన్ రావు నేతృత్వంలో ఆంజనేయస్వామి ఆలయం అభివృద్ధి కావాలని కాంక్షించారు. ఏజెన్సీలో ఎంతోకాలంగా ఆరోగ్యశ్రీ వైద్య సేవలందిస్తున్న డాక్టర్ సుదర్శన్ రావు వైద్య వృత్తి తో పాటు అనేక రకాల సామాజిక సేవా కార్యక్రమాలలో పాల్గొంటున్నారని గుర్తు చేశారు. డాక్టర్ జి వి సుదర్శన్రావు లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో కూడా అనేక రకాల సేవా కార్యక్రమాలలో పాల్గొన్నారు ఈ సందర్భంగా రామలింగేశ్వర రావు అన్నారు. సామాజిక ఆధ్యాత్మిక రంగంలో సుదర్శన రావు చేసిన సేవలకు ప్రభుత్వం గుర్తించి ఆలయ కమిటీ చైర్మన్ బాధ్యతలు అప్పజెప్పడం అభినందనీయమని భవిష్యత్తులో సుదర్శన్ మరెన్నో పదవులను అలంకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎల్ ఎం బి సూర్యనారాయణ సీతారాం రెడ్డి పర్యావరణ ప్రేమికులు గొల్ల భూపతి రావు గ్రీన్ భద్రాద్రి అధ్యక్షులు ఉమా శంకర్ నాయుడు లైన్స్ సభ్యులు గాదే మాధవరెడ్డి పరిమి సోమశేఖర్ అనుభోజు నరసింహ చారి తదితరులు పాల్గొన్నారు.

# వాగ్దేవి, ఏంజిల్స్ క్లబ్ కార్యవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవం

## జోన్ చైర్పర్సన్గా మాడిశెట్టి ఉమాదేవి...

**కరీంనగర్, జనవరి, 6**

వాసవి వనిత వాగ్దేవి, వాసవి వనిత ఏంజిల్స్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం స్థానిక వైశ్య భవన్ లో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఇంటర్నేషనల్ అడ్మినిస్ట్రేటివ్ వైస్ ప్రెసిడెంట్ రేణికుంట్ల శ్రీనివాస్ హాజరయ్యారు. జిల్లా గవర్నర్ కిషోర్ కుమార్ రెండు క్లబ్బుల అధ్యక్ష, కార్యదర్శులతో ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని చేయించారు. వాగ్దేవి క్లబ్ అధ్యక్షురాలిగా రాచకొండ రూపశ్రీ, కార్యదర్శిగా వొజ్జల రాజమణి, కోశాధికారిగా గంప హరిణి ప్రమాణస్వీకారం చేశారు. ఏంజెల్స్ క్లబ్ అధ్యక్షురాలుగా కాసనగొట్టు వజ్ర లక్ష్మి , ప్రధాన కార్యదర్శిగా రాచమల్ల లత, కోశాధికారిగా కటకం సంధ్య ప్రమాణ స్వీకారం చేశారు. వీరితోపాటు రెండు క్లబ్బులకు సంబంధించిన ఇతర కార్యవర్గ సభ్యులు కూడా ప్రమాణం శ్రీకారం చేశారు. తొలుత వాసవి మాత చిత్రపటానికి పూలమాలలు వేసి ప్రపంచ శాంతి కోసం రెండు నిమిషాలు మౌనం పాటించారు. ముఖ్యఅతిథిగా హాజరైన రేణిగుంట్ల శ్రీనివాస్ మాట్లాడుతూ 2025వ సంవత్సరంలో వాసవి క్లబ్ నిర్వహించబోయే వివిధ కార్యక్రమాల గురించి వివరించారు. వాసవి క్లబ్ గురించి సభ్యులందరికీ అవగాహన కల్పించారు. గవర్నర్ ఇల్లందుల కిషోర్ కుమార్ మాట్లాడుతూ కరీంనగర్లో వాగ్దేవి క్లబ్, ఏంజిల్స్ క్లబ్ అద్భుతమైన కార్యక్రమాలు నిర్వహిస్తున్నాయని కొనియాడారు. వాగ్దేవి క్లబ్ పూర్వ అధ్యక్షురాలు మాడిశెట్టి ఉమాదేవి, ఏంజిల్స్ క్లబ్ పూర్వ అధ్యక్షురాలు చిరంజి పద్మ మాట్లాడారు. ఈ రెండు క్లబ్బులకు జోన్ చైర్ పర్సన్ గా మాడిశెట్టి ఉమాదేవి బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఇంటర్నేషనల్ ఆఫీసర్లు ఆవునూరి శివలీల, జంధ్యం మాధవి, పబ్బ అరుణ, క్యాబినెట్ సెక్రటరీ జైన అర్చన, సూర గీత, క్యాబినెట్ ట్రెజరర్ భోనగిరి వేణుగోపాల్, రీజనల్ చైర్ పర్సన్ పాత రాధా కిషన్, వైస్ గవర్నర్ ప్రదీప్, ప్రోటోకాల్ అధికారి జంధ్యం మధుకర్ తదితరులు పాల్గొన్నారు. ప్రమాణ స్వీకారానికో ముందు సేవా కార్యక్రమంలో భాగంగా చీరలు, టవల్స్, బియ్యం, నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. కార్యక్రమానికి హాజరైన అతిథులందరినీ ఘనంగా సన్మానించారు.





# కోటిలింగాల పుణ్యక్షేత్ర అభివృద్ధికి కృషి చేస్తా

## ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్

**ఎండపల్లి, జనవరి 06( ప్రజా తీర్పు ప్రతినిధి )**

జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గంలోని ఉమ్మడి వెలగటూర్ మండల కోటిలింగాల గ్రామంలో గల ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన పార్వతి కోటేశ్వర స్వామి ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానని ధర్మపురి ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తెలిపారు. సోమవారం వెల్గటూర్ మండలం కోటిలింగాల పార్వతి కోటేశ్వర స్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం దేవాదాయ, నీటిపారుదల ,రెవెన్యూ మరియు ఇతర శాఖల అధికారులతో సమీక్ష సమావేశం ఏర్పాటు చేసి ఆలయ అభివృద్ధికి చేపట్టనున్న అంశాల పై అధికారుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలయ అభివృద్ధి విషయంలో అధికారులు నిర్లక్ష్యం వహించారాదని, ఆలయ అభివృద్ధిలో అసంపూర్తిగా ఉన్న పనులను వెంటనే పూర్తి చేయాలని, దైవ దర్శనానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టాలని, త్రాగునీరు, మరుగుదొడ్ల నిర్మాణం, గోదావరి స్నానమాచరించిన భక్తులు బట్టలు మార్చుకోవడానికి షెడ్ ల నిర్మాణం వంటి పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. వెల్గటూర్ మండలంలో సాగు నీటి విషయంలో రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని సూచించారు. ఈ ప్రాంత పారిశుధ్య అభివృద్ధికి 2 లక్షల 99 వేల రూపాయల నిధులు మంజూరు అయి ఉన్నాయని, మరో 3 లక్షల రూపాయలను ఏసిడిపి నిధుల నుండి మంజూరు చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ, రెవెన్యూ, నీటిపారుదల, పంచాయతీరాజ్ శాఖల అధికారులతో పాటు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తాటిపర్తి శైలేందర్ రెడ్డి, ఏఎంసి వైస్ చైర్మన్ గోల్ల తిరుపతి, ఏఎంసీ డైరెక్టర్ పోలోజు శ్రీనివాస్ విశ్వకర్మ , నాయకులు పొనుగోటి రామ్మోహన్ రావు, గంద్ర శ్రీకాంత్ రావు, మన్నె జితేందర్, అనుమాల మంజుల, బందెల ఉదయ్, మెరుగు మురళి, పూదరి రమేష్, నక్క రవితేజ, మెరుగు నరేష్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# వీరభద్ర సన్నిధిలో డిఎస్పి ప్రత్యేక పూజలు

**భీమదేవరపల్లి: జనవరి 6:( ప్రజా తీర్పు విలేఖరి) :**

ఆదిలాబాద్ జిల్లా ఉట్నూర్ డిఎస్పి సిహెచ్ నాగేందర్ గౌడ్ సోమవారం కొత్తకొండ వీరభద్రుని దర్శించుకున్నారు. గతంలో భీమదేవరపల్లి ఎస్సైగా పనిచేసిన సమయంలో వీరభద్ర స్వామి తమకు ఇష్ట దైవమన్నారు. కోరిన కోరికలు తీర్చే స్వామిగా వీరభద్ర స్వామి ని తాను ప్రతి సంవత్సరం సంక్రాంతి పర్వదినంలో కొత్త కొండకు వచ్చి స్వామివారి దర్శనం చేసుకుంటనని డిఎస్పి వెల్లడించారు ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అర్చకులు డిఎస్పి కి స్వాగతం పలికారు





# క్రికెట్ టోర్నమెంట్ ని ప్రారంభించిన ఎస్సై

**కొప్పరపు రాజిరెడ్డి ప్రజా తీర్పు ప్రతినిధి బెజ్జంకి**

మండల కేంద్రంలో ఆర్వీఎంబిపి ఆధ్వర్యంలో సోమవారం క్రికెట్ టోర్నమెంట్ను ఎస్సై జె కృష్ణారెడ్డి అడ్వకేట్ రఘువీర్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ క్రీడలతో స్నేహభావం, శారీరక దృఢత్వం, ఏకాగ్రతకు క్రీడలు స్ఫూర్తినిస్తాయని, మానసిక ఉల్లాసానికి తోడ్పడుతాయని పేర్కొన్నారు. ఇలాంటి క్రికెట్ టోర్నమెంట్ లతో గ్రామీణ యువత లొ ఉన్న నైపుణ్యాన్ని వెలుకు తీయవచ్చునని తెలిపారు. ఓపెన్ టు ఆల్ విధానం ద్వారా క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం నిర్వాహకులను అభినందించారు. కార్యక్రమంలో జేరిపోతుల మధు, మెట్ట నాగరాజు, లింగా లక్ష్మణ్, దోన వెంకటేశ్వరరావు, మానాల రవి క్రీడాకారులు పాల్గొన్నారు.

# జిసిసి హమాలీ కార్మికులకు సంఘీభావం తెలిపిన భద్రాద్రి రేషన్ డీలర్స్

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ప్రజా తీర్పు ప్రతినిధి (సందీప్) జనవరి 06**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం మండలంలో ఉన్నటువంటి జిసిసి లో పని చేస్తున్నటువంటి హమాలీ కార్మికులు గత కొద్దిరోజుల నుంచి వారికి ప్రభుత్వం నుంచి రావాల్సినటువంటి బకాయిలు. ప్రభుత్వం ఏర్పడిన తరవాత ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలి అంటూ జి సి సి కార్మికులు సమ్మెలో పాల్గొనడం జరుగింది. వారికి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లో ఉన్నటువంటి తెలంగాణ రాష్ట్ర రేషన్ డీలర్స్ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు ఊకె శేఖర్ సూచనల మేరకు డివిజన్ అధ్యక్షుడు సందీప్ ఆధ్వర్యంలో భద్రాచలం జిసిసి కార్మికులు చేస్తున్నటువంటి సమ్మెలో ఉన్నటువంటి కార్మికులకు పూలదండలు వేసి సంఘీభావం తెలిపి వారు కోరుతున్నటువంటి డిమాండ్లను వెంటనే ప్రభుత్వం పరిష్కరించాలని పరిష్కరించని ఎడాల ప్రజలకు అందవలసిన రేషన్ బియ్యం సరఫరా . గవర్నమెంట్ పాఠశాలలకు ముడి సరుకులు సరఫరా నిలిచిపోవడం వలన అటు పాఠశాలలో చదువుతున్నటువంటి విద్యార్థులకు, పేద ప్రజలకు అందవలసిన రేషన్ బియ్యం సకాలంలో అందక వాళ్ళందరూ ఇబ్బందులకు గురవుతారు .కావున దీనిని ప్రభుత్వం గుర్తించి వారికి ఇచ్చినటువంటి హామీలు. వారికి రావాల్సినటువంటి పాత బకాయిలు వెంటనే చెల్లించాల్సిందిగా ప్రభుత్వాన్ని తెలంగాణ రాష్ట్ర రేషన్ డీలర్స్ సంక్షేమ సంఘం అధ్యక్షులు ప్రభుత్వాన్ని కోరుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం డివిజన్ ప్రెసిడెంట్ సందీప్ మండల అధ్యక్షురాలు ఇరప చిన్నక్క, జిల్లా ఉప కార్యదర్శి సాయి కౌశిక్, అజ్మీర రవి, లక్ష్మణరావు, సాయి, కృష్ణ, పలువురు పాల్గొన్నారు .





## ప్రజావాణి దరఖాస్తులను పరిశీలించి సత్వరమే పరిష్కారానికి చర్యలు తీసుకోలి,

### కలెక్టర్ జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్,,,

**సిద్దిపేట జిల్లా ప్రజా తీర్పు ప్రతినిధి,,,**

సోమవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి వివిధ సమస్యల గురించి జిల్లా అదనపు కలెక్టర్ వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం ప్రజావాణి కార్యక్రమంలో అందజేసిన ఫిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించి అర్హతల మేరకు వెంటనే పరిష్కరించి ఆ నివేదికను కలెక్టర్ కార్యాలయంలో అంద చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ అధికారులకు సూచించారు. జిల్లాలో పరిష్కారం కోసం విచ్చేసిన ప్రజల నుండి మొత్తం 96 దరఖాస్తులు తీసుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ నాగ రాజమ్మ, కలెక్టరేట్ ఏఓ అబ్దుల్ రహమాన్, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.



## గ్రామీణ క్రీడాకారులను వెలికి తీసేందుకే సీఎం కప్ : సాదుల పవన్ కుమార్

**సిద్దిపేటజిల్లా ప్రజా తీర్పు ప్రతినిధి,,,,**

సిద్దిపేట్ మినీ స్టేడియంలో సీఎం రేవంత్ రెడ్డి క్రికెట్ కప్%-%2024 సీజన్ 1ను కాంగ్రెస్ నాయకుడు గడ్డం శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వస్తున్నారు. ఈ టోర్నీలో భాగంగా ఆదివారం చింతమడక, మల్యాల టీంల మధ్య మ్యాచ్ నిర్వహించారు. ఈ మ్యాచ్ లో మల్యాల టీం విన్నర్ గా నిలిచింది. ఈ టోర్నీకి ముఖ్య అతిథిగా విచ్చేసిన సిద్దిపేట జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి సాదుల పవన్ కుమార్ మ్యాచ్ లో ఉత్తమ ప్రదర్శన కనబరిచిన మల్లేశం (మల్యాల టీం)కు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ షీల్డ్ ను అందజేశారు. ఈ సందర్భంగా సాదుల పవన్ కుమార్ మాట్లాడుతూ.. గత ప్రభుత్వం క్రీడలను పూర్తిగా నిర్వీర్యం చేసిందని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి స్వతహాగా క్రీడా ప్రేమికుడు, క్రీడాకారుడని చెప్పారు. యువత చెడుసావాసాలకు అలవాటు కాకుండా ఉండేందుకు క్రీడలను ప్రోత్సహించే అనేక చర్యలు చేపట్టారని చెప్పారు. సీఎం రేవంత్ క్రీడలకు కనీవినీ ఎరుగని స్థాయిలో నిధులు కేటాయించారని తెలిపారు. మట్టిలో మాణిక్యాలను వెతికి తీయడమే ప్రభుత్వం ధ్యేయమన్నారు. క్రీడాకారులు జిల్లా స్థాయిలో, రాష్ట్రస్థాయ. అనంతరం విజేతలుగా నిలిచిన జట్లు, క్రీడాకారులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో శివ, నరేష్ ,నాగేష్ , చిద్రం. ఆంజనేయులు, అఖిల్, క్రీడాకారులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## యోగా అనేది ఆధ్యాత్మిక క్రమశిక్షణ ...

### యోగా నిపుణులు, ప్రాంత యోగ విశేష ప్రముఖులు పొట్లూరి భలేంద్ర....

యోగా అనేది ఆధ్యాత్మిక క్రమశిక్షణ లాంటిదని, యోగ మనసు, శరీరం మధ్య సామరస్యాన్ని తీసుకురావడంపై దృష్టి పెడుతుందని , ఆరోగ్యకరమైన జీవనానికి యోగ ఎంతో ఉపయోగపడుతుందని, ప్రతి ఒక్కరి నిత్యజీవితంలో యోగ ఒక భాగం కావాలని యోగా నిపుణులు, ప్రాంత యోగ విశేష ప్రముఖులు పొట్లూరి భలేంద్ర అన్నారు. మాధవ సేవ సమితి కరీంనగర్ శాఖ ఆధ్వర్యంలో ఉచిత యోగ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన ముందుగా యోగా విశిష్టతను తెలియజేసి , ఆసనాలు, ప్రాణాయామం ఆరోగ్య జాగ్రత్తల పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ విభాగ్ సహా సంఘచాలక్ రమణాచారి , మాధవ సేవ సమితి అధ్యక్షులు యెలంకి హన్మంతరావు . సమితి సంయుక్త కార్యదర్శి కామారపు ప్రసాద్ పాల్గొన్నారు.




# దుబ్బాక శాశనసభ నియోజకవర్గం పరిధిలో పెండింగ్ లో ఉన్నా ఇరిగేషన్ కెనాల్స్ నిర్మాణాలను త్వరగా పూర్తి చేయాలి

### జిల్లా కలెక్టర్ ఎం. మనుచౌదరి,

**సిద్దిపేట జిల్లా ప్రజా తీర్పు ప్రతినిధి,,,**



సోమవారం కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ దుబ్బాక శాసనసభ్యులు కొత్త ప్రభాకర్ రెడ్డి, రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య తో కలిసి దుబ్బాక నియోజకవర్గంలో పెండింగ్ లో ఉన్న ఇరిగేషన్ కెనాల్స్ నిర్మాణం, భూసేకరణ పై ఇరిగేషన్, రెవిన్యూ, ఫారెస్ట్ అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ దుబ్బాక నియోజకవర్గంలో పెండింగ్ లో ఉన్న కాళేశ్వరం ప్రాజెక్టు మరియు ఇతర మెయిన్ కాల్వలు, డిస్ట్రిబ్యూటరీ కాల్వల నిర్మాణ పెండింగ్ సమస్యలను త్వరగా పరిష్కరించి నిర్మాణం పూర్తి చేయాలన్నారు. అలాగే కాల్వల నిర్మాణానికి అవసరమైన పెండింగ్ లో ఉన్న భూసేకరణ త్వరగా పూర్తి చేయాలని స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ను ఆదేశించారు. అలాగే ఇరిగేషన్,రెవిన్యూ, పోలీస్, సర్వే అధికారులు చెరువులను పరిశీలించి చెరువశిఖంలో పంటలు వేయకుండా చూడాలన్నారు. అనంతరం విద్యుత్ శాఖ అధికారులతో సమావేశం నిర్వహించి దుబ్బాక నియోజకవర్గంలో వంగిన కరంట్ పోల్స్, వంగిన వైర్స్, చెడిపోయిన ట్రాన్సఫర్మర్స్ ను పరిశీలించి సరిచేయాలన్నారు. ఈ సందర్భంగా దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ దుబ్బాక నియోజకవర్గం పూర్తిగా వ్యవసాయం పై ఆధారపడి ఉన్నదని నియోజకవర్గంలోని రైతులకు ఇబ్బంది కలుగకుండా సాగునీరు సరఫరా చెయ్యాలని అదేవిదంగా రైతులకు మరియు ప్రజలకు ఇబ్బంది కలుగకుండా నిరంతరం నాణ్యమైన విద్యుత్ వ్యవసాయానికి విద్యా సంస్థలకు, ఆసుపత్రులకు, గ్రామపంచాయతీలకు మరియు గృహాలకు అందించాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్, కాళేశ్వరం ప్రాజెక్టు యూనిట్ 1 స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ గీత, ఇరిగేషన్ ఇఇ నారాయణ, ఎస్ఇ ఎలక్ట్రీసిటీ చంద్రమోహన్, డిఇ లు, ఏఇలు తదితరులు పాల్గొన్నారు.



## భారతీయ పోస్టల్ ఎంప్లాయిస్ అసోసియేషన్ అడ్ హాక్ కమిటీ ఎన్నిక..

భారతీయ మజ్దూర్ సంఘ్ (బిఎంఎస్ ) అనుబంధ భారతీయ పోస్టల్ ఎంప్లాయిస్ అసోసియేషన్ జిల్లా సమావేశం సోమవారం రోజున కరీంనగర్ లోని స్థానిక జిల్లా పోస్టు ఆఫీసు ఆవరణలో జరిగింది. బి ఎం ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పప్పుల సురేష్, బిపిఈఫ్ సర్కిల్ కార్యదర్శి లక్ష్మి నారాయణ ముఖ్య అతిథులుగా హాజరైన ఈ సమావేశంలో పలు అంశాలపై చర్చించి, జిల్లా అడ్ హాక్ కమిటీని ఎన్నుకున్నారు. జిల్లా కన్వీనర్ గా నాగుల ఆంజనేయులు , సభ్యులు గా ఎస్ అనిల్ కుమార్, జె.సాయి కృష్ణ, ఎం కమలాకర్, బి ప్రదీప్, పి రమేష్ లను ఎన్నుకున్నారు. అలాగే పోస్టు మ్యాన్ విభాగం పి 4 కన్వీనర్ గా మిట్టపల్లి సదయ్య సభ్యులు గా ఒ. విష్ణువర్ధన్, సురేష్, బి మహేందర్, వంశి కృష్ణ లను ఎన్నుకున్నారు. అనంతరం క్యాలండర్ ని ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలోబీఎంఎస్ జిల్లా అధ్యక్షులు పసుల శ్రవణ్, జిల్లా కార్యదర్శి తొర్తి శ్రీనివాస్ కార్యకర్తలు తిరుపతి రెడ్డి, అనిల్ పాల్గొన్నారు.

## భయం వద్దు, కొత్త వైరస్ కాదు

### కేంద్ర ఆరోగ్య శాఖ

న్యూఢిల్లీ : భారత్‌లో హ్యుమన్ మెటా న్యూమో వైరస్ (హెచ్ఎంపివి) కేసులు వెలుగులోకి వచ్చాయి. సోమవారం ఒక్కరోజే దేశంలో మూడు కేసులు నిర్ధారణ అయ్యాయి. కర్ణాటకలోని బెంగళూరులోని బాప్టిస్ట ఆస్పత్రిలో ఇద్దరు చిన్నారుల్లో ఈ వైరస్‌ను గుర్తించారు. వీరిలో ఒకరు 3 నెలలు, ఇంకొకరు 8 నెలల చిన్నారులు. గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో మరో కేసు నమోదైంది. రాజస్థాన్‌లోని దుంగాపూర్‌కు చెందిన రెండు నెలలు శిశువుకు అహ్మదాబాద్‌లోని ఒక ప్రైవేటు ఆసుపత్రిలో హెచ్ఎంపివి పాజిటివ్‌గా తేలింది. ప్రస్తుతం వీరి పరిస్థితి నిలకడగానే ఉంది. అలాగే హెచ్ఎంపివి వైరస్ సోకిన ముగ్గురు చిన్నారులకు ఎలాంటి అంతర్జాతీయ ప్రయాణాలు చేసిన సందర్భాలూ లేవు. దేశంలో హెచ్ఎంపివి కేసుల నమోదుపై కేంద్రం స్పందించింది. ఇది కొత్త వైరస్ కాదని కేంద్ర ఆర్యోగ మంత్రి జెపి నడ్డా తెలిపారు. 'హెచ్ఎంపివి కొత్త వైరస్ కాదని ఆరోగ్య నిపుణులు స్పష్టం చేశారు. దీన్ని మొదటిసారిగా 2001లో గుర్తించారు. అనేక ఏళ్ల నుంచి ప్రపంచం మొత్తం వ్యాపిస్తోంది. ఇది అన్ని వయస్సుల వారిపై ప్రభావం కనబరుస్తుంది. శీతాకాలం, వసంత రుతువు ప్రారంభంలో వైరస్ ఎక్కువగా వ్యాప్తిస్తుంది' అని మంత్రి తెలిపారు.







## రెండు బైక్ లు ఎదురెదురుగా డీ.. ఇరువురికి తీవ్ర గాయాలు

**ఎండపల్లి / ధర్మపురి జనవరి 06 ( ప్రజా తీర్పు ప్రతినిధి )**

జగిత్యాల జిల్లా ధర్మపురి మండలం తిమ్మాపూర్ గ్రామ శివారులోని మద్దునూరు బైపాస్ రోడ్డు వద్ద ఎదురెదురుగా వస్తున్న రెండు బైకులు ఢీకొన్న సంఘటనలో ఇరువురు తీవ్ర గాయాల పాలైనట్టు ధర్మపురి ఎస్సై పి. ఉదయ్ కుమార్ తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారంగా తిమ్మాపూర్ గ్రామానికి చెందిన కాళ్ల పోశయ్య( 46) తిమ్మాపూర్ గ్రామ శివారులోని పంచముఖి ఆంజనేయస్వామి ఆలయంలో స్వీపర్ గా పనిచేస్తాడు. సోమవారం తన పనిలో భాగంగా మధ్యాహ్నం ఇంటి నుండి గుడికి తన బైక్ పై బయలుదేరగా తిమ్మాపూర్ గ్రామ శివారులో మద్దునూర్ బైపాస్ రోడ్డు వద్ద సుమారుగా 02:10ని. లకు అతనికి ఎదురుగా ధర్మారం మండల కేంద్రానికి చెందిన కటుకూరి రమేష్ బైక్ ను అతివేగంగా, అజాగ్రత్తగా నడుపుకుంటూ వచ్చి పోశయ్య బైక్ ను ఢీకొనగా పోషయ్యకు రక్తస్రావంతో తీవ్ర గాయాలు కాగా, కట్కూరి రమేష్ సైతం గాయాల పాలయ్యారు. వీరిరువుని చికిత్స కోసం 108 అంబులెన్స్ లో జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. తిమ్మాపూర్ శ్రీ పంచముఖి ఆంజనేయస్వామి ఆలయ చైర్మన్ గుర్రం శ్రీనివాస్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పి. ఉదయ్ కుమార్ తెలిపారు.

# విదేశాలకు తరలిపోతున్న ఎఫ్డిఐలు

న్యూఢిల్లీ : గత కొన్ని సంవత్సరాలుగా దేశంలోకి విదేశీ పెట్టుబడుల రాక తగ్గిపోతోంది. అదే సమయంలో విదేశీ సంస్థలు తమ వద్ద ఉన్న నిధులను స్వదేశాలకు తరలించడం, పెట్టుబడులను ఉపసంహరించుకోవడం పెరుగుతోంది. దేశీయ కంపెనీలు సైతం ఎక్కువగా విదేశాల్లోనే పెట్టుబడులు పెడుతున్నాయి. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ఏప్రిల్-అక్టోబర్ మధ్య కాలంలో నికర విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల (ఎఫ్డీఐలు) ప్రవాహం గత సంవత్సరం ఇదే కాలంతో పోలిస్తే 12 శాతం మేర పడిపోయింది. పెట్టుబడుల్లో నెలకొన్న స్తబ్దతకు తోడు కంపెనీలు తమ స్వదేశాలకు నిధులను తరలించడం ఆందోళన కలిగించే విషయమే. ఈ ఆర్థిక సంవత్సరంలో ఇప్పటి వరకూ భారతీయ కంపెనీలు విదేశాల్లో గణనీయంగా పెట్టుబడులు పెట్టాయని ఆర్బీఐ గణాంకాలు చెబుతున్నాయి. ప్రపంచంలో నెలకొన్న ఆర్థిక అస్థిరత నేపథ్యంలో పెట్టుబడిదారులకు భారత ఆర్థిక వ్యవస్థ కంటే అమెరికా ఆర్థిక వ్యవస్థ ఆకర్షణీయంగా కన్పిస్తుండడంతో విదేశీ కంపెనీలు తమ డబ్బును తరలిస్తున్నాయని, భారతీయ కంపెనీలేమో విదేశాల్లో పెట్టుబడులు పెడుతున్నాయని ఆర్థికవేత్తలు విశ్లేషించారు. 2011-12 ఆర్థిక సంవత్సరం ఏప్రిల్-అక్టోబర్ మధ్య కాలంలో దేశంలోకి 16.9 బిలియన్ డాలర్ల నికర ఎఫ్డీఐలు రాగా ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో అదే కాలానికి 14.5 బిలియన్ డాలర్లు మాత్రమే వచ్చాయి. 2020-21 వరకూ నికర ఎఫ్డీఐలు గణనీయంగా పెరగ్గా (34 బిలియన్ డాలర్లు) ఆ తర్వాత బాగా తగ్గుముఖం పట్టాయి. 2021-22లో 32.8 బిలియన్ డాలర్లు, 2022-23లో 27.5 బిలియన్ డాలర్లు, 2023-24లో 15.7 బిలియన్ డాలర్ల నికర ఎఫ్డీఐలు మాత్రమే వచ్చాయి. స్థూల ఎఫ్డీఐలకు, స్వదేశానికి తరలిపోయిన లేదా పెట్టుబడుల ఉపసంహరణ జరిగిన సొమ్ముకు మధ్య ఉన్న వ్యత్యాసాన్నే నికర ఎఫ్డీఐలు అంటారు. 2012-13లో అత్యంత స్వల్పంగా 13.8 బిలియన్ డాలర్ల ఎఫ్డీఐలు మాత్రమే రాగా ఆ తర్వాత 2023-24లోనే అతి తక్కువగా నికర ఎఫ్డీఐలు నమోదయ్యాయి. 2011-12, 2024-25 (ఏప్రిల్-అక్టోబర్) మధ్యకాలంలో స్థూల ఎఫ్డీఐలు స్థిరంగా ఉండగా దేశం నుండి తరలిపోయిన పెట్టుబడులు బాగా పెరిగాయి. నికర ఎఫ్డీఐలు తగ్గడానికి ప్రధాన కారణం దేశం నుండి విదేశాలకు నిధులు తరలిపోవడమే.

# టెస్టు క్రికెట్‌కు కొత్త రూపు.. రెండు డివిజన్లుగా పోటీ.. ప్లాన్ చేస్తున్న టాప్ బోర్డులు

టెస్టు క్రికెట్‌కు మరింత వన్నె తెచ్చేందుకు .. మూడు క్రికెట్ బోర్డులు పెద్ద ప్లాన్ వేశాయి. ఆస్ట్రేలియా, ఇంగ్లండ్, ఇండియా క్రికెట్ బోర్డులు.. టెస్టు క్రికెట్ మ్యాచ్‌లను రెండు విభాగాలుగా నిర్వహించేందుకు ప్రణాళిక చేపట్టినట్లు తెలుస్తోంది. అంతర్జాతీయ క్రికెట్ మండలి కూడా ఈ ప్లాన్ అమలుకు రెఢీ ఉన్నట్లు తెలుస్తోంది. టెస్టులు ఆడే ఏడు జట్లు టాప్ డివిజన్‌లో, మరో అయిదు జట్లు సెకండ్ ర్యాంక్ డివిజన్‌లో పోటీ పడే రీతిలో ప్రణాళిక తయారు చేస్తున్నారు. అయితే ఇంగ్లండ్, ఆస్ట్రేలియా, ఇండియా మధ్య మాత్రం ఎక్కువ టెస్టు మ్యాచ్‌లు ఉండే తరహాలో ప్లాన్ చేస్తున్నారు. ఇటీవల విజయవంతంగా ముగిసిన బోర్డర్-గవాస్కర్ ట్రోఫీ తరహాలో.. ద్వైపాక్షిక టెస్టు సిరీస్‌ల సంఖ్యను పెంచాలనుకుంటున్నారు. ఐసీసీ చైర్మెన్ జేషా, క్రికెట్ ఆస్ట్రేలియా చైర్మెన్ మైక్ బెయిర్డ్, ఈసీబీ చైర్మెన్ రిచర్డ్ థాంప్సన్ దీనిపై చర్చించనున్నారు. ఈనెల 12వ తేదీన ముంబైలో జరిగే మీటింగ్‌లో దీనిపై క్లారిటీ వచ్చే అవకాశం ఉన్నది. అయితే రెండు డివిజన్లుగా పోటీ పడే టెస్టు మ్యాచ్‌లను 2027 తర్వాతే నిర్వహించనున్నట్లు తెలుస్తోంది. వాస్తవానికి టూ టైర్ కాన్సెప్ట్‌ను తొలుత ఇండియన్ బోర్డు వ్యతిరేకించింది. బెస్ట్ వర్సెస్ బెస్ట్ టెస్టు మ్యాచ్‌లతో షెడ్యూల్ చాలా దెబ్బతింటుందని గతంలో రవిశాస్త్రి ఆరోపించారు. కానీ టెస్టు క్రికెట్ జీవించాలంటే, రెండు బలమైన జట్ల మధ్య పోటీ ఉండాల్సిందే అన్నారు. ప్రస్తుతం నాలుగేళ్లకు ఒకసారి రెండు ప్రధాన జట్ల మధ్య రెండు సార్లు టెస్టు సిరీస్



జరుగుతున్నది. అయితే కొత్త ప్లాన్ ప్రకారం.. మూడేళ్లకే రెండు సార్లు పెద్దపెద్ద జట్లు పోటీపడేలా ప్లాన్ చేస్తున్నారు. ఇండియా, ఇంగ్లండ్, ఆస్ట్రేలియాలో టీ20 క్రికెట్ క్రేజీ ఉన్న కారణంగా.. ఈ కొత్త ప్లాన్‌ను వేగంగా అమలు చేయాలన్న ఆలోచనలో ఆ బోర్డులు ఉన్నట్లు తెలుస్తోంది. రెండు విభాగాలుగా టెస్టు క్రికెట్ నిర్వహించాలన్న కాన్సెప్ట్‌ను 2016లోనే ఐసీసీ వెల్లడించినట్లు తెలుస్తోంది. ఆరంభంలో చిన్న దేశాలకు బీసీసీఐ మద్దతు ఇవ్వడం వల్ల ఆ ప్లాన్ వికటించింది. కానీ ఇప్పుడు జే షా.. మూడు పెద్ద బోర్డుల మధ్య టెస్టు క్రికెట్ నిర్వహణకు అనుకూలం ఉన్న కారణంగా.. ఆ కాన్సెప్ట్‌కు మళ్లీ జీవం పోసినట్లుగా అయ్యింది. ప్రస్తుతం జరుగుతున్న వరల్డ్ టెస్టు చాంపియన్‌షిప్ గందరగోళంగా ఉన్నట్లు కొన్ని దేశాలు ఆరోపిస్తున్న నేపథ్యంలోనూ కొత్త కాన్సెప్ట్‌కు గ్రీన్ సిగ్నల్ దక్కే అవకాశాలు ఉన్నాయి.

## సూపర్ స్టార్లు కాదు.. ఆడేవారినే జట్టులోకి తీసుకోవాలి : హర్భజన్ సింగ్



జట్టుల్లో సూపర్‌స్టార్ సంస్కృతికి స్వస్తి పలకాలని.. ప్రదర్శన ఆధారంగా జట్టును ఎంపిక చేయాలని మాజీ ఆఫ్ స్పిన్నర్ హర్భజన్ సింగ్ బీసీసీఐని కోరారు. పదేళ్ల తర్వాత టీమిండియా ఆస్ట్రేలియా పర్యటనలో బోర్డర్-గవాస్కర్ సిరీస్‌ను కోల్పోయింది. ఈ క్రమంలో మాజీ క్రికెటర్ స్పందించాడు. యూట్యూబ్ ఛానెల్‌లో మాట్లాడుతూ.. జట్టులో సూపర్ స్టార్ సంస్కృతి ఉందని.. తమకు సూపర్‌స్టార్లు వద్దని.. కేవలం మంచి ప్రదర్శన చేసే ఆటగాళ్లు కావాలన్నాడు. జట్టు ఆట తీరును బాగుంటేనే రాణిస్తుందని.. సూపర్ స్టార్ అవ్వాలనుకునే వారు ఇంట్లోనే ఉండి.. ఆడుకోవాలని సూచించాడు. జూన్‌లో భారత్‌లో ఇంగ్లండ్ జట్టు పర్యటించనున్నది. అప్పటి వరకు ఏం జరుగబోతోంది.. టీమ్‌లో ఎవరుంటారు? ఎవరు ఉండరనే అంశంపై అందరూ చర్చిస్తున్నారని.. ఇది సాధారణ సమస్యేనని తాను నమ్ముతున్నానని హర్భజన్ పేర్కొన్నాడు. మంచి ప్రదర్శన చేసే ఆటగాళ్లు మాత్రమే జట్టులో ఉండాలని.. పేరు ప్రతిష్టల ఆధారంగా జట్టును ఎంపిక చేయొద్దని బీసీసీఐకి సూచించాడు. ఇదే చేయాలనుకుంటే.. కపిల్ దేవ్ సర్, అనిల్ భాయ్ (అనిల్ కుంబ్లే)లను తీసుకెళ్లాలని ఘాటుగా స్పందించాడు. బీసీసీఐ, సెలెక్టర్లు కఠినంగా వ్యవహరించాల్సి ఉందని.. సూపర్ స్టార్ యాటిట్యూడ్‌తో జట్టు ముందుకు సాగదని పేర్కొన్నాడు. ఆస్ట్రేలియాతో జరిగిన సిరీస్‌లో కెప్టెన్ రోహిత్ శర్మ, స్టార్ బ్యాట్స్‌మెన్ విరాట్ కోహ్లీ పేలవ ఫామ్‌తో భారీ స్కోర్ సాధించడంలో విఫలమయ్యారు. ఆస్ట్రేలియా పర్యటనలో ఓటమితో భారత్ ప్రపంచ టెస్ట్ చాంపియన్‌షిప్ ఫైనల్ ఆడే అవకాశాలను కోల్పోయింది.

## ఇంగ్లండ్‌తో జరిగే టీ20, వన్డే సిరీస్‌కు బుమ్రా దూరం !

భారత స్పీడ్ బౌలర్ జస్ప్రీత్ బుమ్రా  గాయపడ్డ విషయం తెలిసిందే. సిడ్నీ టెస్టు రెండో రోజు అతను వెన్ను నొప్పితో బాధపడ్డాడు. డాక్టర్లు అతనికి స్కానింగ్ కూడా చేశారు. బోర్డర్ - గవాస్కర్ సిరీస్‌ను 3-1 తేడాతో ఇండియా చేజార్చుకున్న విషయం తెలిసిందే. ఆ సిరీస్‌లో బుమ్రా 32 వికెట్లు తీసి ప్లేయర్ ఆఫ్ ద సిరీస్ అవార్డును కూడా గెలుచుకున్నాడు. కానీ త్వరలో ఇంగ్లండ్‌తో ప్రారంభంకానున్న స్వదేశీ సిరీస్‌లో బుమ్రా ఆడేది డౌట్‌గా ఉన్నది. ఆస్ట్రేలియాతో జరిగిన అయిదు టెస్టుల సిరీస్‌లో అతను సుమారు 150 ఓవర్లకు పైగా బౌలింగ్ చేశాడు. దీంతో అతనికి వెన్ను పట్టేసింది.

## స్వదేశంలో ఐర్లాండ్‌తో వన్డే సిరీస్.. జట్టును ప్రకటించిన బీసీసీఐ..!

ఐర్లాండ్‌తో స్వదేశంలో జరిగే వన్డే సిరీస్‌కు టీమిండియా వుమెన్స్ జట్టును బీసీసీఐ ప్రకటించింది. మూడు వన్డేల సిరీస్‌లో కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్, ఫాస్ట్ బౌలర్ రేణుకా సింగ్ ఠాకూర్‌కు విశ్రాంతి ఇచ్చింది. జనవరి 10 నుంచి రాజ్‌కోట్‌లో వేదికగా జరుగనున్న వన్డే సిరీస్‌కు బీసీసీఐ సోమవారం 15 మంది సభ్యులతో కూడిన జట్టును ప్రకటించింది. ఓపెనర్ స్మృతి మంధాన కెప్టెన్‌గా వ్యవహరించనున్నది. హర్మన్‌ప్రీత్ గాయం కారణంగా వెస్టిండ్‌తో జరిగిన తొలి రెండు టీ20ల్లో ఆడలేకపోయింది. మూడు టీ20లోకి అందుబాటులోకి వచ్చింది. ఆ తర్వాత మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్‌లోనూ ఆడింది. గతేడాది అక్టోబర్‌లో దుబాయి వేదికగా జరిగిన మహిళల టీ20 ప్రపంచకప్‌లో పాకిస్థాన్‌తో జరిగిన మ్యాచ్‌లో గాయపడింది. ఇక వెస్టిండిస్‌తో జరిగిన మూడు మ్యాచుల్లో పది వికెట్లు పడగొట్టిన ఫాస్ట్ బౌలర్ రేణుక ప్లేయర్ ఆఫ్ ది సిరీస్‌గా నిలిచింది. రేణుక వెన్నుముకపై ఒత్తిడి, పగులుతో ఇబ్బందిపడుతున్నది. ఈ క్రమంలో ఐర్లాండ్ సిరీస్ ఇద్దరు ప్లేయర్లకు బీసీసీఐ విశ్రాంతి ఇచ్చింది. రేణుక గైర్హాజరీలో సయాలీ సత్‌ఘరే, సైమా ఠాకూర్ బౌలింగ్ బాధ్యతలను మోయనున్నారు.




ఇక మూడు వన్డేలు ఐర్లాండ్‌తో రాజ్‌కోట్ వేదికగా జరుగుతాయి. అన్ని మ్యాచులు ఉదయం 11 గంటలకు మొదలవుతాయి. తొలి వన్డే 10న, రెండో వన్డే 12న, మూడో వన్డే 15న జరుగుతుంది.



## 38 ఏళ్లకే రూ.500 కోట్లకు యజమాని.. దీపికా ఆస్తులు తెలిస్తే దిమ్మతిరిగిపోద్ది.



2006లో ఐశ్వర్య సినిమాతో కన్నడ సినీరంగంలోకి అడుగుపెట్టింది దీపికా. కన్నడ సినిమాతోనే సినీ ప్రయాణం స్టార్ట్ చేసిన దీపికా.. షారుఖ్ ఖాన్ సరసన ఓం శాంతి ఓం మూవీ హిందీ సినీపరిశ్రమలోకి అడుగుపెట్టింది. మొదటి సినిమానే షారుఖ్ జోడిగా కనిపించిన దీపికా.. ఆ తర్వాత బ్యాక్ టూ బ్యాక్ హిట్ చిత్రాల్లో నటించింది. 'కాక్‌టెయిల్', 'యే జవానీ హై దీవానీ', 'చెన్నై ఎక్స్‌ప్రెస్', 'హ్యాపీ న్యూ ఇయర్', 'బాజీరావ్ మస్తానీ', 'పద్మావత్', 'పఠాన్', 'కల్కి 2898 %ూణ%' వంటి ఎన్నో హిట్ చిత్రాల్లో నటించింది. దీపికా పదుకొణె ఆస్తి దాదాపు 500 కోట్ల రూపాయలకుపైగా ఉంటుందని అంటున్నారు. ఒక్కో సినిమాకు రూ.15-30 కోట్లు తీసుకుంటుంది. 2016లో ఒక్కో మూవీకి రూ.10 కోట్లు తీసుకుందట. దీపికా పదుకొణె బ్రాండ్‌లను ప్రమోట్ చేయడం ద్వారా డబ్బు సంపాదిస్తుంది. ఇందుకు గాను రూ.8 కోట్లు అందుకోనున్నారు. గత మూడేళ్లలో ఆమె ఆస్తులు 30% పెరిగాయి. 2022లో దీపికా పదుకొణె ఆస్తులు 357 కోట్ల రూపాయలు. ఇప్పుడు రూ.500 కోట్లు దాటింది.

## హనీరోజ్ ఫిర్యాదుతో 27 మందిపై కేసు..

తనను ఓ వ్యాపారవేత్త వేధింపులకు గురి చేస్తున్నట్లు నటి హనీరోజ్ సోషల్ మీడియాలో ఆవేదన వ్యక్తం చేసింది. తప్పుడు ఆలోచనలతో.. ఇంటర్వ్యూలలో తన గురించి తప్పుగా మాట్లాడుతున్నాడని వాపోయింది. హనీరోజ్ తాజాగా తనపై అసభ్యకరమైన కామెంట్స్ చేసిన వారిపై పోలీసులకు ఫిర్యాదు చేసింది. హనీరోజ్ ఫిర్యాదుపై పోలీసులు 27 మందిపై కేసు నమోదు చేశారు. ఫేస్‌బుక్ పోస్ట్‌పై అసభ్యకరమైన కామెంట్ చేశారని త ఫిర్యాదులో పేర్కొంది హనీ రోజ్. సోషల్‌మీడియాలో ఓ వ్యక్తి తనను అవమానిస్తున్నాడంటూ హనీ ఓ పోస్ట్‌ను షేర్ చేసింది. బ్యాడ్ కామెంట్స్ రావడంతో హనీ రోజ్ పోలీసులను ఆశ్రయించింది. హనీ రోజ్ స్క్రీన్‌షాట్‌లతో సహా కొచ్చి సిటీ పోలీసులకు ఫిర్యాదు చేసింది. సరదా విమర్శలు, నా లుక్స్‌పై వేసే సరదా జోక్స్, మీమ్స్‌ను నేనూ ఎంజాయ్ చేస్తాను.. వాటిని నేను యాక్సప్ట్ చేస్తా.. వాటిని పెద్దగా పట్టించుకోను. కానీ, వాటికీ ఓ హద్దు ఉంటుంది. అసభ్యకరంగా చేసే కామెంట్స్‌ను ఏమాత్రం సహించను. అలాంటి కామెంట్స్ చేసే వారిపై న్యాయ పోరాటం చేయడానికి సిద్ధంగా ఉన్నా.. నాకోసం మాత్రమే కాదు మహిళలందరి కోసం నేను ఈ పోరాటం చేస్తున్నా అని హనీ రోజ్ పేర్కొంది.





## ఇరగదీసిన వెంకీ మామ.. సంక్రాంతి వస్తున్నాం ట్రైలర్ అదుర్స్..

విక్టరీ వెంకటేష్, టాలీవుడ్ సక్సెస్ ఫుల్ డైరెక్టర్ అనిల్ రావిపూడి దర్శకత్వంలో తెరకెక్కిన లేటెస్ట్ మూవీ సంక్రాంతికి వస్తున్నాం. ఎఫ్2, ఎఫ్ 3 సినిమాల తర్వాత వెంకీ, అనిల్ కాంబోలో తెరకెక్కిన ఈ సినిమా కోసం ఫ్యాన్స్ ఈగర్ గా ఎదురుచూస్తున్నారు. ఈ సినిమాను సంక్రాంతి కానుకగా జనవరి 14న విడుదల చేయనున్నారు. ఈ సినిమాలో ఐశ్వర్య రాజేష్, మీనాక్షి చౌదరి హీరోయిన్స్ గా నటిస్తున్నారు. ఈ సినిమా ఖచ్చితంగా విజయం సాదిస్తుందని చిత్ర బృందం ధీమా వ్యక్తం చేస్తుంది. ఇప్పటికే ఈ సినిమా నుంచి విడుదలైన పోస్టర్స్ , గ్లింప్స్ , సాంగ్స్ ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. తాజాగా సంక్రాంతి వస్తున్నాం సినిమా ట్రైలర్ ను విడుదల చేశారు. అనిల్ రావిపూడి మరోసారి తన కామెడీ కంటెంట్ తో ప్రేక్షకులను అలరించడానికి రెడీ అవుతున్నారు. ఈ సినిమాలో వెంకటేష్ పోలీస్ ఆఫీసర్ గా నటిస్తున్నారు. అలాగే వెంకటేష్ భార్యగా ఐశ్వర్య రాజేష్. అలాగే ఎక్స్ గర్ల్ ఫ్రెండ్ గా మీనాక్షి చౌదరి నటిస్తున్నారు. కామెడీతో పాటు ఎమోషనల్ డ్రామాగా ఈ సినిమా ఉండనుంది.

Edited Printed Published and Owned by SOYINENI MAHESH, **RNI Reg no. APTEL/2001/5268** printed at m/s Ganesh Printers Ramantapur Hyderabad, Published at m/s Bavani Publication Trust Plot No C-1/2c idl Uppal hydrabad-500039 Chieff Editor : S.Mahesh, 94946 59622, office : 8309979541, Admn office: 1-7-334 2nd floor Musherabad Hydrabad -500020